

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 199 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 15, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



# వరుస ఘటనలతో వణికిపోతున్న ప్రజలు





ఫహల్గామ్ మారణహోమం ఇంకా లెక్కతేలలేదు

ప్రవీణ్ పగడాల హత్య కేసును అర్ధాంతరంగా ముగించారు

ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలడం వందల ప్రాణాలు నష్టం జరగడం

ఐపీఎల్‌లో తొక్కిసలాటలో కోల్పోయిన ప్రాణాలు

మతాల మధ్య గొడవలు ఒకరిపై మరొకరు దాడులు చేసుకోవడం

మణిపూర్ అల్లర్లకు భద్రత కల్పించకపోవడం

భారత రాజ్యాంగంలో 4వ పిల్లరైన జర్నలిజాన్ని అణిచివేయడం

మహిళలపై మానభంగాలు పెరిగిపోతుండడం

యువతిలను,మైనర్ బాలికలను రేప్లు చేస్తూ కిరాతకంగా చంపుతుండడం

డ్రగ్స్ గంజాయి వ్యసనలు విచ్చలవిడిగా పెరిగిపోతుండడం

సామాన్యుల ప్రాణాలను లెక్కలేకుండా చూస్తున్న ప్రభుత్వాలు

రాజకీయ నాయకుల ఆస్తులు లెక్కలేనంతగా పెరిగిపోతుండడం

డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ, జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

భారతదేశం ఒక్కసారిగా వణికిపోతుందని ఎప్పుడు ఏం సంభవిస్తుందో తెలియక ప్రజలు ప్రాణాలను అరచితిలో పెట్టుకొని బ్రతకాల్సిన పరిస్థితిలు ఏర్పడ్డాయని డాక్టర్ బరిగెల శివ తీవ్ర మనస్తాపాన్ని వ్యక్తపరిచారు.ప్రభుత్వాల పరిపాలనలో అసమర్థత వల్లే భయంకరమైన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు.ఈ మధ్యవరుసగా జరుగుతున్న దాడుల పట్ల వందల మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు.ప్రపంచ దేశాలతో పోల్చి చూస్తే భారతదేశ రాజకీయ పరిపాలన విభిన్న కోణాలకు తావిస్తుందన్నారు. రాజకీయ నాయకులు వ్యక్తిగత కక్షలో భాగంగా పగలు ప్రతీకారాలు పెంచుకొని రాజకీయ పరిపాలన గాలికి వదిలేస్తున్నట్లు ప్రభుత్వాలు ప్రతిపక్షాలు ఒకరికొకరు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుండడం వలన ప్రజలకు రక్షణ దొరకకపోవడంతో శాంతిభద్రతలకు విగాథం కలుగుతూ దేశంలో ఎక్కడ చూసినా ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక ప్రజలు - మిగతా 2లో..



## పదేళ్ల తరవాత మళ్లీ సినీ సంబరం

హైదరాబాద్,జూన్14(జై భీమ్ న్యూస్):

గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రధానోత్సవ వేడుక అట్టహాసంగా జరిగింది. హైదరాబాద్ లోని హైటెక్స్‌లో వేదికగా జరుగుతోన్న ఈ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ ప్రక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టె-క్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేసింది.

## ఐదో అంతస్థునుంచి దూకి మహిళ ఆత్మహత్య

కుటుంబకలహాలే కారణమంటున్న పోలీసులు

హైదరాబాద్,జూన్14(జై భీమ్ న్యూస్):

సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఎర్రగడ్డలోని జనప్రియ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న ఓ మహిళ 5వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్టు- పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో ఈ సంఘటన జరిగింది. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం... ఆత్మహత్య చేసుకున్న మహిళ పేరు కొక్కినీ శ్రావణి (30), ఆమె తిమ్మాపురం, ఏలూరు జిల్లా వాసిగా గుర్తించారు. కొద్ది నెలల క్రితమే హైదరాబాద్‌కు వలసవచ్చి, జనప్రియ అపార్ట్‌మెంట్‌లో హౌస్ కీపింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నట్టు- తెలుస్తోంది. ఆమెకు రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. కుటుంబ కలహాలే ఆమె ఆత్మహత్యకు కారణమై ఉంటాయని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు- పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ సంఘటనతో అపార్ట్‌మెంట్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ

కృష్ణాజలాల వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం

పదేళ్లలో దోచిపెట్టిన ఘనులు బిఆర్ఎస్ పాలకులు

బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం

హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్


2

## బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రుల నిర్లక్ష్యం

కేంద్రం చేయూతనిస్తుంటే ఎంపిలు ఏం చేస్తున్నారు

నిలదీసిన మాజీమంత్రి హరీష్ రావు



వివరాలు 7లో

## 42శాతం బిసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

సామాజిక తెలంగాణ కోసం విద్యార్థులు పోరాడాలి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



## ఎపిలో డిఎస్సీ పరీక్షలు వాయిదా జూలై 1,2 తేదీలకు మార్పు

వివరాలు 6లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# వరుస ఘటనలతో వణికిపోతున్న ప్రజలు

మొదటి పేజీ తరువాయి

భయాందోళనలో చెందుతుండటమే కాకుండా ప్రాణాలను అరిచేతుల్లో పెట్టుకొని బతకాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.ప్రజలు ప్రాణాలకు భద్రత దొరుకుతుందని భావిస్తున్న తరుణంలో అకస్మాత్తుగా జరుగుతున్న సంఘటనల వలన ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నరన్నారు. సామాన్య ప్రజలకు విలువనివ్వని ప్రభుత్వాలు ప్రజలకు రక్షణ కల్పిస్తాము ప్రజల ప్రాణాలకు అండగా నిలుస్తాము ప్రజలను అభివృద్ధి చేస్తామని సభలలో సమావేశంలో ప్రస్తావించడం అసత్య ప్రచారాలుగా దేశ ప్రజల భావిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడ చూసినా మహిళలపై విపరీతమైన మానభంగాలు జరుగుతుండడం ప్రభుత్వాలు వాటన్నింటినీ పట్టించుకోకపోవడం వాటికి తోడు నూతన చట్టాలు వచ్చినప్పటికీ మహిళల పట్ల జరుగుతున్న అసాంఘిక ఆకృత్యాలు దినదినం పెరుగుతున్నాయన్నారు. యువ తిలనుమైనర్ బాలికలపై విచ్చలవిడిగా రేపులకు పాల్పడుతూ గోరంగా చంపుతుండగా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు.దేశంలో రాజకీయ పరిపాలన కన్నా మతపరమైన విద్వేషాలను ప్రజల మధ్య రెచ్చగొట్టే దాడులు చేస్తుండటం ప్రజల ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని బతుకుతున్నారన్నారు. పహల్గామ దాడి దేశ ప్రజలందరినీ అణచివేసినప్పటికీ నలుగురు ఉగ్రవాదులను పట్టుకుని హతమార్చడంలో ఆపరేషన్ సింధూరం మధ్యస్థంగా ఆపివేయడం కేంద్ర రక్షణ బలగాలు దేశ ప్రజలకు ఏమని సంకేతం ఇస్తారో తెలియచేయాలన్నారు. ఐపీఎల్ క్రికెట్ ను వ్యాపారంగా మార్చి 2025 ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు విజయం సాధించగా కప్పు ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి 50వేల మందికి గాను సుమారు 3 లక్షల మంది క్రికెట్స్ అభిమానులు కలిసి రావడంతో పలువురు ప్రాణాలు కోల్పోవలసి వచ్చిందన్నారు. మణిపూర్ అల్లర్లు కొనసాగుతుండగా భారత దేశంలో అంతర్భాగమైన మణిపూర్ ప్రాంతాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల శాంతిభద్రతలకు పూర్తి విగాథం కలిగి వందల సంఖ్యలో వేల సంఖ్యల్లో ఆయా జాతుల ప్రాణాలు కోల్పోతూ మూల్యం చెల్లించుకునే పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. మణిపూర్ లో కొనసాగుతున్న నిరంతరపు అల్లర్లను కేంద్ర ప్రభుత్వం నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందని భావించిన మణిపూర్ బిజెపి అధ్యక్షులు తన అధ్యక్ష పదవికి రాజీనామా చేసి స్వచ్ఛందంగా తప్పుకోవడాన్ని చూస్తుంటే తక్కువ జాతి ప్రజల ప్రాణాల మీద కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని కనపరుస్తుండ స్పష్టంగా కనిపిస్తుందన్నారు. మతాల పేర్లను బలపరచాలంటూ ఇతర మతస్తులైన క్రైస్తవ, ముస్లిం ఇతరత్రా కులస్తులను హీనాతిహీనంగా చూస్తూ స్వతంత్ర లౌకిక భారతదేశంలో అలాంటి ప్రజలు స్వేచ్ఛగా బ్రతికే హక్కు లేదని భయభ్రాంతులకు గురిచేస్తుండడం కేంద్ర ప్రభుత్వం పాలనను పతాక క్రింది స్థాయికి దిగజార్చుకుంటున్నారన్నారు. భారత రాజ్యాంగంలో అతి ప్రధానమైన నాలుగవ పిల్లర్ జర్నలిజాన్ని పూర్తిగా అణిచివేస్తుండటమే కాకుండా భారతదేశవ్యాప్తంగా భావ స్వేచ్ఛ ప్రకటనలను హరించి వేసే విధంగా హతమార్చే విధంగా నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వాలు కుట్రలు పండుతుండడం దానికి తోడుగా పోలీస్ అధికారులు జర్నలిస్టులపై విచ్చలవిడి కేసులు బనాయిస్తుండగా దేశవ్యాప్తంగా ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతూ నిజాయితీగా సమాజం కొరకు పని చేస్తున్న అనేకమంది జర్నలిస్టులను కిరాతకంగా హతమార్చిన సంఘటనను దేశవ్యాప్తంగా ఎన్నో కలవమన్నారు.ఆపరేషన్ కగార్ పేరుతో వందల మంది ఆదివాసి బిడ్డలను ఎన్కౌంటర్ల పేర్ల మీద కాల్చివేసి శవాల దగ్గర నాట్యాలు చేసిన దృశ్యాలను చూసినప్పుడు కన్నీళ్లు పెట్టుకునే మనోవేదన కలుగుతుండగా దేశంలో ప్రభుత్వాలు ఎలా పరిపాలిస్తున్నాయో తెలిసిపోతుందన్నారు.దేశ రాజకీయాలు ఎటు పోతున్నాయో అర్థం కాకుండా పోతుందన్నారు.ఆర్థికమాన్యం తగ్గిపోవడం ప్రజల జీవన విధానంపై దెబ్బ పడుతుండడం ప్రస్తుత దేశం వెనుకబాడుతనానికి నిదర్శనంన్నారు. గత11 సంవత్సరాలుగా ప్రభుత్వాలు ప్రజల్ని మోసగించడం ప్రజలు మోసపోవడం అనుకోకుండానే జరిగిపోతుందన్నారు.రాజకీయ నాయకుల ఆస్తులు పెరిగిపోతుండటం ప్రజల బ్రతుకు జీవన విధానం దెబ్బతినడానికి నిదర్శనమన్నారు.దుబారా ఖర్చులు చేస్తున్న రాజకీయ నాయకులు ప్రభుత్వ అప్పులను పెంచుతూ సొంత ఆస్తులను అభివృద్ధి చేసుకుంటున్నారన్నారు.గంజాయి డ్రగ్స్ దేశంలో విచ్చలవిడిగా పెరిగిపోతుండడంతో ప్రజల ప్రాణాలకు విలువ లేకుండా పోతుందన్నారు.ప్రజాస్వామ్య విలువలు నాశనం అవుతుండడం ప్రజల ప్రాణాలపై భారం పడుతుందన్నారు.అవినీతి అక్రమాలు విచ్చలవిడిగా పెరిగిపోతుండడం ఒకరకంగా చెప్పాలంటే ప్రజల ప్రాణాలకు ఏమాత్రం భద్రత లేకుండా ప్రభుత్వాలు పాలిస్తుండడం ప్రజలు ప్రజాస్వామ్యవాదులు గమనిస్తున్నారన్నారు. అడుగడుగునా ఎన్నో సంఘటనలు భయంకరమైన పరిస్థితుల్లో జరుగుతుండగా ప్రజల ప్రాణాలకు విలువ లేకుండా పోతుందన్నారు.ప్రస్తుతం భారతదేశంలో జరుగుతున్న పరిస్థితులను గమనిస్తుంటే ప్రపంచంలో ఎక్కడ ఇలాంటి సంఘటనలు చూసి ఉండలేమన్నారు.

## జగన్‌తో మిలాఖత్ అయి కృష్ణా జలాల దోపిడీ

**కృష్ణాజలాల వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం**
**పదేళ్లలో దోచిపెట్టిన ఘనులు బిఆర్ఎస్ పాలకులు**
**బనకచర్లపై మేము అప్రమత్తంగానే ఉన్నాం**
**హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్**

**హైదరాబాద్,జూన్14(జై భీమ్ న్యూస్):**

నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది ఆర్ఎస్ పార్టీనే అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కృష్ణానది వాటాను కేవలం 299 టిఎంసిలకే పరిమితం చేశారని.. బిఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మిారెందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. ఎపి రోజూ 3 టిఎంసిలు మళ్లిస్తుంటే కెసిఆర్ చోద్యం చూశారని.. జగన్, కెసిఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఎపికి దోచిపెట్టారని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాం. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశాను. ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపాను. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదు. చట్టపరంగా ముందుకెళ్తున్నాం. హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్ఎస్సేనని ఆరోపించారు. పదేళ్ల పాలనా కాలంలో కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారు. రాయలసీమ ఎత్తిపోతలపై అపెక్స్ కౌన్సిల్‌ను మిారెందుకు సంప్రదించలేదు. ఏపీ..రోజూ 3 టీఎంసీలు మళ్లిస్తోంటే కేసీఆర్ చోద్యం చూశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఇవన్నీ కప్పిపుచ్చి బనకచర్ల ప్రాజెక్టు గురించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన ఆరోపణలను చేయడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశానని.. బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలిపినట్లు- పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదని.. ప్రాజెక్టుపై చట్టపరంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ విషయంలో హరీశ్‌రావు వాదనలు నిరాధారం, తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఉత్తమ్ మండిపడ్డారు.

## ముగ్గురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు

**త్వరలోనే అధికారిక విధుల్లోకి మంత్రులు**

**హైదరాబాద్,జూన్14(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా చేరిన మంత్రులకు సచివాలయంలో చాంబర్ల ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ జీఏడీ చాంబర్ల కేటాయింపుపై ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల మంత్రివర్గంలోకి తీసుకున్న అడ్లూరి లక్ష్మణ్‌కు సచివాలయ మొదటి అంతస్తులో 13, 14, 15, 16 నంబర్ గదులు కేటాయించగా, మంత్రి వివేక్ వెంకటస్వామికి రెండో అంతస్తులో 20, 21, 22 నంబర్ గదులు లభించాయి. వాకిటి శ్రీహరికి రెండో అంతస్తులోనే 26, 27, 28 నంబర్ గదులు కేటాయించారు. ఇప్పుడు చాంబర్లు కేటాయింపుతో వీరు త్వరలోనే తమ శాఖల అధికారిక బాధ్యతలను స్వీకరించనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే వారికి శాఖల కేటాయింపులు కూడా పూర్తయ్యాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ అభివృద్ధి, గిరిజన, మైనారిటీ- సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత వంటి సామాజిక రంగాలకు సంబంధించిన కీలక శాఖలు అప్పగించగా, వివేక్ వెంకటస్వామికి కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ వంటి పారిశ్రామిక రంగాల శాఖలు లభించాయి. వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, క్రీడలు, యువజన సేవల శాఖలు కేటాయించారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో వీరికి కేటాయించిన కొత్త కార్యాలయాలు త్వరలో బిజీగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కొత్త మంత్రులతో కార్యాలయాల్లో కార్యకలాపాలు ఊపందుకునే అవకాశం ఉంది.

## పొదిలి రాళ్లదాడి కేసు

**మరో 15మంది అరెస్ట్**

**ఒంగోలు,జూన్14(జై భీమ్ న్యూస్):**

ప్రకాశం జిల్లా పొదిలిలో ఈనెల 11న మాజీ సీఎం జగన్ పర్యటనలో మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి జరిగిన కేసులో మరో 15మందిని అరెస్ట్ చేశారు. రోడ్డు పక్కన నిరసన తెలిపిన మహిళలపై రెచ్చిపోయిన వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడి చేశారు. ఈ కేసులో ఇప్పటికే 9మందిని అరెస్టు చేయగా.. తాజాగా మరో 15 మందిని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. మరి కొందరు పరారీలో ఉన్నట్టు చెప్పారు. జగన్ కార్యక్రమానికి పోలీసుల అనుమతి పొందడంతో పాటు-, కార్యక్రమాన్ని నిర్వహించిన దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. పోలీసుల అనుమతి ప్రకారం కార్యక్రమం నిర్వహించలేదని, బారికేడ్లు తొలగించుకొని కార్యకర్తుల చొచ్చుకెళ్లడం, ర్యాలీలో క్రమశిక్షణ పాటించకపోవడం తదితర కారణాలు చూపుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమాధానం చెప్పాలని బూచేపల్లికి శుక్రవారం నోటీ-సులు జారీ చేశారు. కానీ, ఆయన సమాధానమివ్వలేదు. బూచేపల్లి అందుబాటు-లో లేకపోవడంతో పరారయ్యారంటూ సోషల్ మీడియాలో ప్రచారం సాగింది. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను దృష్టిలో పెట్టు-కొని బూచేపల్లి ప్రకటన విడుదల చేశారు. తాను ఎక్కడికీ పారిపోలేదని.. తన పిల్లలను చూసేందుకు హైదరాబాద్ వెళ్లానని, పోలీసుల వద్దకు వచ్చి వివరణ ఇస్తానని పేర్కొన్నారు.

## రక్తదానం నిండు ప్రాణాలు కాపాడుతుంది

**రక్తదాన శిబిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మి షా**

**విజయవాడ,జూన్14(జై భీమ్ న్యూస్):**

సాటి మనిషికి అందించే సాయం ఏదైనా గొప్పదే. అదే ఓ నిండు ప్రాణాన్ని కాపాడే సాయం అయితే దాని విలువ మరింత పెరుగుతుంది. రక్తదానం కూడా అలాంటి సాయమే అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ- అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీషా పేర్కొన్నారు. అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ- ఆధ్వర్యంలో కొండపల్లిలోని బీపీసీఎల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ- వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మి షా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం అనేకమంది రోగులకు నూతన జీవితాన్ని ప్రసాదిస్తుందని అభిప్రాయపడ్డారు. దీనివల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయన అన్నారు. ఈరోజు ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు- చేయడం పట్ల ఆయన అభినందించారు. రక్తం ఇవ్వండి ఆశ కల్పించండి అనే అంశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన పిలుపునకు స్పందించి ఎన్టీఆర్ జిల్లాలో సొసైటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల రెడ్ క్రాస్ సొసైటీ- వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. రక్తం ఇచ్చి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడండి అని కలెక్టర్ పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ- వై చైర్మన్ డాక్టర్ వెలగా జోషి మాట్లాడుతూ అత్యవసర సమయంలో అవసరమైన రక్తం లభించక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఎన్టీఆర్ జిల్లాలో జరగకుండా ఉండటానికి రెడ్ క్రాస్ తరఫున అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అన్ని రకాల బ్లడ్ నమూనాలు సేకరించి అందుబాటులో ఉంచుతామని, అత్యవసర సమయంలో రెడ్ క్రాస్ ద్వారా రక్తాన్ని అందుబాటు-లో ఉంచి మనిషి విలువైన ప్రాణాన్ని కాపాడటానికి తమవంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు .దీనికి జిల్లా కలెక్టర్ పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో బిపిసిఎల్ నుంచి ఆదిత్య కుమార్ వర్మ, వనము లోహిత్, వేణుగోపాల్ స్వరాజ్, రామ్ టేకే హాజరయ్యారు. రెడ్ క్రాస్ సొసైటీ- తరఫున చిట్టిబాబు, డాక్టర్ మదన్ హాజరయ్యారు ..ఈ శిబిరంలో 24 మంది బీపీసీఎల్ సిబ్బంది రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మొక్కనాటారు.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసం

**శ్రీకాకుళం,జూన్14(జై భీమ్ న్యూస్):**

డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ మోసాలకు పాల్పడిన ముఠాను శ్రీకాకుళం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.6లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ వివేకానంద కేసు వివరాలను వెల్లడించారు. డిజిటల్ అరెస్ట్ చేశామని శ్రీకాకుళానికి చెందిన ఓ లేడీ డాక్టర్ నుంచి రూ.13.50లక్షలు దోచుకున్నారని డీఎస్పీ చెప్పారు. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశామన్నారు. మరో ముగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నట్టు తెలిపారు.

## 42శాతం బిసి రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

**సామాజిక తెలంగాణ కోసం విద్యార్థులు పోరాడాలి**
**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**



**హైదరాబాద్,జూన్14(జై భీమ్ న్యూస్):**

బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే ఊరుకోబోమని రేవంత్ సర్కారును ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్‌లో పెద్ద సంఖ్యలో చేరారు. వారికి కండువా కప్పి తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సామాజిక తెలంగాణ సాధనకు విద్యార్థి లోకం కదిలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండి కొట్లాడారని.. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారన్నారు. అదే స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధన ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండాలని.. సామాజిక తెలంగాణను సాధించడానికి విద్యార్థులు నడుం బిగించాలన్నారు. బీసీ బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండగానే.. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్న ఆలోచన సరికాదన్నారు. బీసీలకు 42 రిజర్వేషన్లకు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కర్నాటకలో కులగణన ఎలా చేయాలో అక్కడి సీఎం సిద్దరామయ్యకు నేర్పించానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారని.. సీఎం ఈ ప్రకటన చేసిన గంట సేపటికే కాంగ్రెస్ అధికారికంగా ఒక ఫోటో విడుదల చేసిందని.. ఆ ఫోటోలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఉన్నారని.. రేవంత్ రెడ్డి మాత్రం లేరన్నారు. దీన్ని బట్టే రేవంత్ రెడ్డి ఎన్ని అబద్దాలు ఆడుతున్నారో అర్థమవుతుందన్నారు. రాహుల్ గాంధీ దర్శనం లేక సీఎం రేవంత్ రెడ్డి విలవిలలాడు తున్నారని.. దర్శనాల సంగతి పక్కనబెట్టి ప్రజా సమస్యలపై సీఎం దృష్టిపెట్టాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ స్కూల్, టీడీపీ కాలేజీలో చదువుకున్నానని.. జాబ్ కాంగ్రెస్ లో చేస్తున్నానని సీఎం అన్నారని.. చేస్తున్న జాబ్‌లో కూడా రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు రావడం లేదని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి వెళ్లడంలో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ చేశారని.. కనీసం మంత్రివర్గాన్ని కూర్పు చేసుకోలేని సీఎం రేవంత్ రెడ్డి అని.. ఇంత అసమర్థ, బలహీన ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఇంత బలహీనంగా లేకుండేనని.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డి ఢిల్లీలో తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలు, విద్యారంగ పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని.. దాదాపు రూ.8వేల కోట్ల మేర ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయని.. తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్య భరోసా కార్డులు పంపిణీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని విస్మరిస్తోందని.. తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం మెరుపులా పనిచేయాలని సూచించారు.

## బెయిల్ రావడంతో బోరుగడ్డ విడుదల

**గుంటూరు,జూన్14(జై భీమ్ న్యూస్):**

రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ జైలు నుంచి విడుదలయ్యారు. అనిల్ పై రాష్ట్రవ్యాప్తంగా 50కిపైగా కేసులు నమోదయ్యాయి. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చెయ్యడంతో గుంటూరు, అనంతపురం జిల్లాలలో బోరుగడ్డపై కేసులు నమోదయ్యాయి. గుంటూరులో చర్చి వివాదంలో కర్లపూడి బాబూప్రకాష్ ను బెదిరించిన ఘటనపై కేసు నమోదు అయ్యింది. గతేడాది అక్టోబర్ లో బోరుగడ్డను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చడంతో రిమాండ్ విధించింది. దీంతో బోరుగడ్డను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. అప్పటినుంచి బోరుగడ్డపై నమోదైన కేసులలో పోలీసులు వివిధ కోర్టులలో హాజరుపర్చారు. 2016లో పెదకాకాని సర్వేయర్ మల్లిఖార్జునరావును బెదిరించిన కేసులో గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చెయ్యడంతో గుంటూరు జిల్లా జైలునుంచి బోరుగడ్డ విడుదలయ్యారు.

## మధ్యప్రదేశ్ ఎన్‌కౌంటర్

**నలుగురు మావోల మృతి**

**భోపాల్,జూన్14(జై భీమ్ న్యూస్):**

మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. బాలాఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ నిఘా వర్గాల నుంచి పోలీసులు, భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో ఆ అటవీ ప్రాంతంలో వారు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు. ఆ క్రమంలో భద్రతా బలగాలను మావోయిస్టులు గమనించడంతో.. వారిపైకి కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా బలగాలు వెంటనే ఎదురు కాల్పులు జరిపాయి. మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఆ క్రమంలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో వందల మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో అగ్రనేతలు సైతం ఉన్నారు. అయితే ఈ కూబింగ్‌ను తట్టు-కోలేక కొందరు మావోయిస్టులు సరిహద్దు రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాలోకి మావోయిస్టులు ప్రవేశించారంటూ నిఘా వర్గాల వద్ద స్పష్టమైన సమాచారం ఉన్నట్లు- తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ యా జిల్లాల్లో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఇంకోవైపు 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో వారి నిర్మూలన కోసం కేంద్రం వ్యూహాత్మకంగా ఆడుగులు వేస్తోంది. అయితే తాము చర్చలకు సిద్ధమని ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్ ఆపాలంటూ మవోయిస్టులు చేసిన విన్నపాన్ని అటు- కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు- ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కానీ పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం.

# సంపాదకీయం

## విమానయాన రంగం పురోగమించాలి !

అహ్మదాబాద్ విమాన దుర్ఘటన నుంచి మనం ఎన్నో పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ప్రధానంగా సాంకేతికంగా మరింత నైపుణ్యం సాధించాలి. విమానయాన రంగంలో నైపుణ్యాలకు పెద్దపీట వేయాలి. విమానాలు బయలుదేరే ముందు కనీసం దాని సామర్థ్యం, లోపాలను పరిశీలించి ఓకే చేసిన తరవాతనే ప్రయాణానికి అనుమతి ఇవ్వాలి. ఇప్పటి వరకు అలాగే జరుగుతున్నా తాజా ఘటనతో లోపాలను వెలికి తీయాలి. అలాగే ఎయిరిండియా విమానం కూలడానికి రెండు ఇంజిన్లు ఫెయిల్ అయ్యాయని అంటున్నారు. అది ఢిల్లీ నుంచి బయలుదేరి వచ్చిందని అంటున్నారు. అలాంటప్పుడు ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై లోతుగా విశ్లేషణ చేయాలి. ఇకపోతే విమానయానరంగ నిపుణులను తయారు చేసుకునే అవసరం ఇప్పుడు వచ్చింది. ఈ రంగంలో ఇంజనీర్లయిన నిపుణుల కొరత ఉన్నట్లు తెలుస్తోంది. 146 కోట్లు ఉన్న దేశ జనాభాకు తగ్గట్లుగా ఇప్పటికీ విమానాలు లేవు. ఉన్నకొద్ది విమానాలు సామాన్యుల అవసరానికి అనుగుణంగా లేవు. ఇంకా విమానాశ్రయాలు నిర్మించాల్సి ఉంది. స్పీడ్ యుగంలో ప్రజలకు విమానయాన ప్రయాణం అందుబాటులోకి రావాలి. నాణ్యమైన సేవలు అందించేలా ఈ రంగాన్ని తీర్చిదిద్దాలి. ఇవన్నీ తర్వాత్తర్వాత...తాజా ప్రమాద ఘటనపై విశ్లేషణ చేయాలి. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులతో చర్చించాలి. ఈ ఘటన ఎందుకిలా జరిగిందో లోతుగా అధ్యయనం చేయాలి. నిజానికి అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన ఒళ్ళు జలదరింపచేస్తోంది. ఆ పెనువిషాదం గుండెలను పిండేస్తున్నది. వందల కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. ఎందరో కలలను చిదిమేసింది. ఎయిరిండియా తప్పిదానికి వందలాది ప్రాణాలు గాల్లో కలిసి పోయాయి. అలవోకగా సముద్రాలను అధిగమించి, సునాయాసంగా వేలాదికిలోమీటర్లు దూసుకుపోవాల్సిన ఈ విమానం నేలకూలడంతో బతుకులు ఛిద్రం అయ్యాయి. నిత్యం వదదలాది విమానాలు క్షేమంగా గమ్యం చేరుస్తున్నాయి. వేలాది మంది తమ గమ్యాన్ని చేరుకుంటున్నారు. ఇలా ఎన్నో కలలతో తమ గమ్యానికి చేరుకుంటామన్న వారి జీవితాలు బుగ్గిగా మారాయి. ఎన్నో ఆశలు, ఆశయాలతో బయలుదేరిన వారంతా అర్థంతరంగా జీవితం చాలించారు. ఇందులో మరో విషాదమేమంటే ఏమీ తెలియని వైద్యవిద్యార్థులు భోజనానికి కూర్చున్న సమయంలో ఆనకోని ప్రమాదం పిడుగులా దూసుకువచ్చిపడింది. దీంతో దాదాపు 33మంది మృతి చెందారని అంటున్నారు. నిజంగా వీరికోసం ఎందరో తల్లదండ్రులు కలలుకన్నారు. ఈ ప్రమాదంతో ఇప్పటి వరకు 274మంది మృత్యువాత పడ్డారు. మరికొందరు ఇంకా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరంతా అతివిషాదంగా తమ జీవితాన్ని ముగించాల్సివచ్చింది. మహాశక్తిమంతమైన ఇంజన్లు కలిగిన , అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలు ఉన్న టాటాలు నడుపుతున్న విమానం లండన్లో నిక్షేపంగా దిగడానికి బదులు వందల అడుగులు లేవకుండానే కూలిన ఘటన మనకు గుణపాఠం కావాలి. మొత్తం విమానయాన రంగాన్ని ఆత్మపరిశీలనచేసుకోవాలి. విమానల ఉత్పత్తి మొదలు సాంకేతికత వరకు అన్నీ సమగ్ర అధ్యయనం చేయాలి. మాటలకు అందని మహావిషాదం ఇది. పట్టుమని తొమ్మిదివందల అడుగులు కూడా లేవలేక విమానం కుప్పకూలింది. విమాన ప్రమాదాల్లో సగానికి పైగా టేకాఫ్, లాండింగ్ సందర్భాల్లోనే జరుగుతాయి. తొలుత పక్షి ఢీకొన్నదేమోనన్న అనుమానాలూ ఉన్నాయి. టేకాఫ్ సక్రమంగా జరగలేదని, అందుకు తగినంత శక్తి సమకూరలేదని అర్థమవుతూనే ఉంది. ట్యాంక్ నిండా ఇంధనం ఉన్నా, సరఫరా వ్యవస్థల్లో లోపం ఉంటే, ఇంధనం సరిగా చేరక ఇంజన్ విఫలమవుతుంది. ఇంజన్ మీద అత్యంత భారం పడే టేకాఫ్ సందర్భం పైలట్ల నైపుణ్యానికీ, అనుభవానికీ కూడా ఓ విషమపరీక్ష. నిండుగా ఉన్న ఇంధనం నిక్షేపంగా గమ్యానికి చేర్చాల్సింది పోయి విమానం మొత్తం క్షణాల్లో భగ్గున మండేలా తోడ్పడింది. ఆ విమానం వైద్యవిద్యార్థుల హాస్టల్ మీద పడి, అనేక మంది ప్రాణాలు తీసింది. సమగ్ర పరీక్షలు చేయనిదే, ప్రయాణానికి నూరుశాతం అర్హమైనదని నిర్ధారణ కానిదే ఏ విమానమూ గాలిలోకి ఎగరదు. అత్యంత అనుభవజ్ఞులైన పైలట్, కోపైలట్లకు ఏ మాత్రం అనుమానం కలిగినా ఈ ప్రయాణానికి అంగీకరించేవారే కాదు. ఇంతటి ఘోర ప్రమాదం జరిగిన తరువాత, మొత్తంగా బోయింగ్మీద, ప్రత్యేకించి ఈ తరహా విమానాలమీద అనుమానాలు ప్రచారంలోకి రావడం సహజం. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ఈ విమానాలు నిక్షేపంగా తిరుగుతున్నాయి. ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసిన సందర్భంలో టాటా సంస్థకు సంక్రమించిన విమానాల్లో కొన్నింటికి కాలం చెల్లడంతో వాటి ఆధునికీకరణ కూడా సాగుతోందని అంటారు. గత నెలలోనే నాలుగు వందల మిలియన్ డాలర్ల వ్యయంతో అది మలిదశ కార్యక్రమానికి నడుంబిగించింది. ఈ ప్రమాదం నేపథ్యంలో ఎయిర్ ఇండియా తన విమానాల సంపూర్ణ ప్రక్షాళనకు సిద్ధపడక తప్పదు. విమానాల ఆధునికీకరణకు సంబంధించి దేశీయ విమానయాన సంస్థలు ఎదుర్కొం టున్న సమస్యలు ప్రభుత్వం పట్టించుకొని వాటి తరఫున విదేశాలతో వ్యవహరించడం అవసరం. సాంకేతిక వైఫల్యాల నుంచి మానవ నిర్లక్ష్యం వరకూ ఈ ప్రమాదానికి దోహదం చేసిన అంశాలన్నింటినీ నిక్కచ్చిగా గుర్తించి, కఠినమైన చర్యలను చేపట్టడంతో పాటు, సరైన పరిష్కారాలను సాధించడం అవసరం. దేశీయంగా విమాన సాంకేతికతను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం కూడా ఏర్పడింది. మనదశంలో ఐఐటిలు మొదలు అనేక ఇంజనీరింగ్ కాలజీల్లో చదువుతున్న లక్షల మంది యువ విద్యార్థుల్లో విమానరంగ విద్యపై శిక్షణ ఇవ్వాల్సి ఉంది. అలాంటి కోర్సులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ రకంగా విద్యకు, ఉపాధికి లింక్ వేసి దేశీయంగా విమానయాన రంగాన్ని బలోపేతం చేయాలి. మరిన్ని విమానాశ్రయాలను నిర్మించాలి. ప్రమాదాలపై తక్షణం అధ్యయనం చేయాలి. వాటిని ఆచరించి ముమ్ముందు అలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే మనం సమర్థంగా ముందుకు సాగగలం.

## వైభవంగా ప్రసన్న వేంకటేశ్వరుడి రథోత్సవం

**తిరుపతి,జూన్14 (జై భీమ్ న్యూస్):**

తిరుపతి అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 9.00 గంటలకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా సాగింది. రథోత్సవంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి విహరించి భక్తులను అనుగ్రహించారు. ఉదయం 7 - 8.30 గం.ల మధ్య పుణ్యాహవచనం, నవగ్రహపూజ చేపట్టారు. తదుపరి రథారోహణం, నిర్వహించారు. 09.00 - 10.30 గం.లకు భక్తజనసమోహం మధ్య రథోత్సవం చేపట్టారు. సాయంత్రం ఊంజల్ సేవ, అశ్వవాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించనున్నారు.ఆదివారం ఉదయం పల్లకీ ఉత్సవం జరుగనుంది. తదుపరి స్నపన తిరుమంజనం చేపడుతారు. అనంతరం ఉదయం 10.30 - 10.45 గం.ల వరకు తీర్థవారి చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం శ్రీవారి మాడవీధి ఉత్సవం జరుగుతుంది. రాత్రి ఏడుగంటలకు ధ్వజావరోహణతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగియ నున్నాయి. వాహన సేవలో టిటిడి డిప్యూటీ- ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణలో స్థానిక సందడి

**మంత్రుల ప్రకటనలతో నేతల అలర్ట్**
**గ్రామాల్లో ఊపందుకోనున్న రాజకీయ వేడి**

**హైదరాబాద్,జూన్14(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో స్థానిక సంస్థలకు త్వరలోనే ఎన్నికలంటూ మంత్రులు అడపాదడపా ప్రకటనలు చేస్తున్నారు. గెలిచేది తామేనని కూడా ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో జూన్, జూలై మధ్య ఎన్నికలకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలను నిర్వహించేలా లోలోపల వేగంగా పావులు కదుపుతున్నాయని అనుకోవచ్చు. ఇటీవల మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, సీతక్క తదితరులు వరుస ప్రకటనలు చేస్తున్నారు. అలాగే రెవెన్యూ సదస్సుల పేరుతో మంత్రులు జిల్లాల పర్యటనలు చేసేస్తున్నారు. ఇదంతా ఓ రకంగా ప్రజల్లో తమ బలాన్ని మరింత పెంచుకునేలాచేసే యత్నమని గుర్తించాలి. ఈ క్రమంలో గ్రామాల్లో రాజకీయ వేడి రాజుకుంటోంది. కొన్ని రోజులుగా రాజకీయ పార్టీల సందడి జోరుగా కనిపిస్తోంది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు లేకున్నా ఖాళీగా కూర్చునే ఆలోచనలో లేరు. పార్టీలన్నీ ఏదో ఓ కార్యక్రమంతో ప్రజల్లోకి వెళుతున్నాయి. నిత్యం ప్రజల్లోనే ఉంటున్నాయి. నేతలంతా ఏదో ఒక కార్యక్రమంలో ముందుకు సాగుతున్నారు. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ కూడా నిత్యం కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళుతోంది. ఇలా జిల్లాలో ప్రధాన రాజకీయ పక్షాలు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి బలోపేతం కావడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఒక్కో పార్టీ ఒక్కో పేరిట ప్రజల్లోకి వెళ్లి తమ వాణిని వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ దీనిని బాగా ఉపయోగించుకుంటోంది. తెలంగాణ మొత్తం అభివృద్ది చెందిందన్న ప్రచారంతో ప్రజలను బురిడీ కొట్టిస్తోంది. తెలంగాణ సస్యశ్యామలం కావడమే గాకుండా బంగారు తునకగా మారిందన్న ప్రచారంతో నేతలు, అధినేతలు తరిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలు కూడా పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా నేరుగా ఓటరు వద్దకు వెళ్లుతున్నాయి. ఎమ్మెల్యేలు జనంలో ఉండాలన్న అధికార పక్షం ఆదేశాన్ని తూచా తప్పకుండా పాటిస్తున్నారు. ప్రజల మధ్య ఉంటూ తమ గెలుపునకు వ్యూహ రచన చేస్తున్నారు. ప్రతిపక్ష ఆశావహులు సైతం గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నారు. దీంతో పల్లెల్లో స్థానిక ఉన్నికల హడావిడి కనిపిస్తోంది. నిత్యం ఏదో ఒక పార్టీ నేత, ఏదో ఒక కార్యక్రమం పేరిట ప్రజల వద్దకు వస్తున్నారు. తమ తమ ప్రభుత్వాల పాలన, పార్టీ కార్యక్రమాలు, లక్ష్యాలు, పనితీరును వివరించడానికి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానికి ఎన్నికల ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో రాజకీయ నాయకులు తమ దూకుడును పెంచుతున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హడావిడి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ పథకాలపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ ప్రజా ప్రతినిధులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. విమర్శలు చేస్తున్నారు. మంత్రులు రెవెన్యూ సదస్సులు ఇతర కార్యక్రమాల్లో భాగంగా ఊరూవాడ చుట్టేస్తున్నారు. కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ఇతర ప్రజాప్రతినిధులు ప్రజలతో భాగస్వామ్యమై కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇకపోతే విపక్ష బిఆర్ఎస్ గతంలో కెసిఆర్ సర్కార్ చేపట్టిన పథకాలను వివరించడం, లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాధీ ముబారక్, సీఎం సహాయ నిధి వంటి పథకాలు అటకెక్కాయని విమర్శలు చేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పదకొండేళ్ల పాలనపై బీజేపీ నేతలు ప్రచారం నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. స్థానిక నేతలు నియోజకవర్గాల పరిధిలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన అందిస్తోందని విమర్శిస్తూనే కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలు, పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. మొత్తంగా అన్ని పార్టీలు ఇప్పుడు ప్రజల్లో ఉంటున్నాయి. తమ ఘనతను చాటుతున్నాయి. తామే బెటర్ అని చెప్పుకుంటున్నాయి.

## దేశానికి ఆదర్శం కాళేశ్వరం

**దానిని ఉపయోగించే పని చేయండి**
**మాజీమంత్రి వేముల సూచన**

**నిజామాబాద్,జూన్14 (జై భీమ్ న్యూస్) :**

తెలంగాణలో గత సిఎం కెసిఆర్ అనుసరించిన రైతు విధానాలను కాంగరెస్ పాటించివుంటే రైతులకు ఇన్ని కష్టాలు వచ్చివుండేవి కావని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేమలు ప్రశాంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరంను ఎలా ఉపయోగించుకోవాలో కూడా వీరికి తెలియడం లేదన్నారు. రైతులకు సాగునీరు, పెట్టుబడి పథకం,బీమా పథకం అమలు చేయడం, పండిన ధాన్యం కొనుగోలు చేయడం వంటి పథకాలు పక్కాగా అమలయితే దేశంలో కరువు కాటకాలు ఉండవన్నారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడరని అన్నారు. ఇప్పటికే తెలంగాణ వ్యవసాయ రంగంలో ఓ రోల్ మాడల్గా నిలిచిందని అన్నారు. రైతుబీమా పథకం దేశానికే మార్గదర్శకంగా మారనుందని అన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలని తపించిన కెసిఆర్ రైతును రాజు చేయడమే లక్ష్యంగా అనేకానేక చర్యలు తీసుకుని ముందుకు నడిపించారని అన్నారు. అయితే కాంగ్రెస్ ఇవన్నీ పక్కన పెట్టి కాళేశ్వరంపై బురదజల్లే చర్యలకు ఉపక్రమించిందని అన్నారు. తెలంగాణ రైతులకు అండగా ఉంటూ వ్యవసాయరంగంలో నంబర్వన్ రాష్ట్రంగా నిలిపిన ఘనత కెసిఆర్దని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు బీమా అమలు చేసిన ఏకైక రాష్ట్రం మనదేనని అన్నారు. ఏ కారణం చేతనైనా రైతు మరణిస్తే నామినీకి పది రోజుల్లో రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అందించామని చెప్పారు. అందుకే ఈ పథకాలను తెలుసుకున్న దేశంలోని అన్ని రాజకీయపార్టీలు కేసీఆర్ను కొనియాడాయన్నారు. రైతుల కష్టాలు తెలిసిన కేసీఆర్ రైతుబీమా పథకాన్ని అమలులోకి తీసుకువచ్చారని అన్నారు. కాళేశ్వరంలో నీళ్లు ఎలా లిఫ్ట చేయాలో తెలియక పొలాలు ఎండబెట్టారని, ప్రాజెక్టుల్లో నీరు చేరకుండా చేశారని అన్నారు. కాళేశ్వరం సహా చేపట్టిన అన్ని ప్రాజెక్టులు పూర్తయితే ఇక సాగునీటికి ఢోకా ఉండదన్నారు. ఇప్పటికే చెరువుల పునరుద్దరణ కారణంగా జలకళను సంతరించుకున్నాయని అన్నారు. దీంతో సేద్యం అన్నది రైతుకు భారం కాబోదన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించుకుని, అమలు చేసుకున్నామని పేర్కొన్నారు. ఎన్నో ఇబ్బందులను అధిగమించి ముందుకు సాగుతుంటే కాంగ్రెస్ వాళ్లు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా విత్తనాలు, ఎరువులు ముందుగానే స్టాక్ పెట్టాలని పేర్కొన్నారు. పండిన పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. తెలంగాణలో 24గంటల కరెంట్, నీళ్లు, పెట్టుబడి, ఎరువులు, విత్తనాలు ఇవ్వాలని అన్నారు.

## అంతర్జాతీయ యోగాను విజయవంతం చేయాలి

**యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రఘురామ**

**భీమవరం,జూన్14(జై భీమ్ న్యూస్):**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు యోగాంధ్ర పేరుతో మాసోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ప్రతీ జిల్లాలో ప్రజలు రోజూ యోగాసనాలు వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్న యోగాంధ్రలో రాజకీయ నాయకులు, అధికారులు, పోలీసులు కూడా పాల్గొని యోగాసనాలు చేస్తున్నారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లాలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణంరాజు పాల్గొన్నారు. జిల్లాలోని కాళ్ల మండలం పెదఅమిరంలో యోగాంధ్ర 2025 కార్యక్రమం నిర్వహించారు. యోగా కార్యక్రమంలో డిప్యూటీ- స్పీకర్ పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా రఘురామ మాట్లడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే యోగాంధ్ర కార్యక్రమం ఏపీ రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున నెలరోజుల పాటు యోగా శిక్షణ నిర్వహిస్తున్నారన్నారు. ఈనెల 21న వైజాగ్ సముద్రం ఒడ్డున ప్రపంచ స్థాయిలోనే నిలిచిపోయేలాగా ప్రణాళిక చేస్తున్నారని తెలిపారు. రెండు కోట్ల మంది యోగాకు రిజిస్టర్ అవుతారు అనుకుంటే, రెండు కోట్ల 20 లక్షల మంది రిజిస్టర్ అయ్యారన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 8,50,000 మంది యోగా రిజిస్టర్ చేసుకున్నారని చెప్పారు. భారతదేశంలోనే యోగా అంటే ఆంధ్రప్రదేశ్ గుర్తొచ్చేలాగా యోగాంధ్ర 2025ని విజయవంతం చేయాలని డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణంరాజు పిలుపునిచ్చారు. ఈ యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగరాణి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొని యోగాసనాలు వేశారు. ఇదిలావుంటే ఈనెల జూన్ 21న విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ యోగా డేలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. విశాఖలో జరిగే యోగా దినోత్సవ వివరాలను ఇప్పటికే కేంద్ర ఆయూష్ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ వెల్లడించారు. 45 నిమిషాల పాటు యోగా కార్యక్రమం ఉంటుందని.. ప్రధాని మోదీ ప్రసంగం తర్వాత కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరిగే యోగా కార్యక్రమాలు లైవ్ ప్రసారం జరుగుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

## నైతరుతి మందగమనంతో వర్షాలు ఆలస్యం

**రైతన్నన్నను కుంగదీస్తున్న వర్షాభావం**
**తొలకరి ఆలస్యంతో రైతుల్లో ఆందోళన**

**హైదరాబాద్,జూన్14(జై భీమ్ న్యూస్):**

ప్రస్తుత వాతావరణం చూస్తుంటే ఇంకా ఎండాకాలం ఉందా లేక వానాకాలమేనా అన్నట్లుగా ఉంది. రుతుపవనాలు వచ్చి పక్షం రోజులు దాటినా పూర్తిస్థాయిలో వర్షాలు కురియడం లేదు. వర్షాలు ముఖం చాటేయడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. తొలకరి రాక ఆలస్యం కావడంతో ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేసేందుకు రైతులు సిద్దంగా ఉన్నారు. కొన్నిచోట్ల పత్తి నాటుకున్నారు. దీంతో ఆ రైతుల్లో ఆందోళన తీవ్రం అవుతోంది. గత వారంరోజులుగా వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే మండుటెండలు, వడగాల్పులు చూస్తుంటే మరో వారం దాకా తొలకరి చిలకరించే పరిస్థితి కానరావడం లేదు. ఇప్పటికే నైరుతి తొందరగా వచ్చింది. అయినా సకాలంలో వర్ష్షాలు కరియడం లేదు. దీంతో సాగు భూములకు నీరు లేక నెర్రెలు బారుతున్నాయి. తొలకరి వర్షాలతో విత్తనాలు మొలకెత్తాల్సిన సమయమిది. వర్షాలు లేకపోవడం వల్ల మొలిచిన మొక్కలు ఒక పక్క ఎండుతుండగా, మరో పక్క సాగు భూములు నెర్రులు పడుతున్నాయని రైతులు వాపోతున్నారు. కనీసం ఒక్క చినుకైనా గట్టిగా కురియకపోతే విత్తులు మురిగిపోవడం ఖాయంగా కనినిస్తోంది.మృగశిర కార్తె ప్రారంభంలోనే వర్షాలు కురియడం ఆనవాయితీ. అప్పుడే విత్తనాలు వేస్తారు. ఓ వైపు వ్యవసాయాధి కారులు హెచ్చరిస్తున్నా వినలేదు. దుక్కులు దున్ని చాలా మంది రైతులు విత్తనాలు నాటుకునేందుకు సమాయత్తం అవుతున్న తరుణంలో వర్షాలు లేకపోవడంతో రైతులు ఆకాశం వైపు ఆందోళనతో చూస్తున్నారు. ఇక మొలచిన మొక్కలను బతికించుకొనేందుకు రైతులు పడుతున్న బాధలు వర్ణణాతీతం. వర్షాధారంపైనే ఆధారపడిన రైతులు అష్టకష్టాలు పడుతన్నారు. ఖరీఫ్ ప్రారంభంలోనే అన్నదాతలకు కష్టాలు వెంటాడుతుండటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. చాలాచోట్ల ఎక్కువ మంది రైతులు వాణిజ్య పంట అయిన పత్తి పంటనే సాగు చేస్తారు. వర్షాకాలం ప్రారంభంలోనే రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఖరీఫ్కు సిద్ధమయ్యారు. ఈసారి వర్షాలు ఆలస్యం కావడంతో ఎప్పుడు పడతాయోనని వాపోతున్నారు. నైరుతి రుతుపవనాలు మే నెలాఖరుకే రాష్ట్రాన్ని తాకాయి. రెండు రోజుల్లో తెలంగాణలోని మరికొన్ని జిల్లాలకు, ఆ తర్వాతి రెండు రోజుల్లో రాష్ట్రమంతా విస్తరిస్తాయని వెల్లడించింది. వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కాస్త తగ్గాయి. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల రాకతో పలు జిల్లాల్లో వానలు పడ్డాయి. ఉరుములు, మెరుపుతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. భారీ వర్షాలు కురిసే చాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## మహిళలను అవమానించేలా వైసిపి నేతల తీరు

**అమరావతి,జూన్14(జై భీమ్ న్యూస్) :**

మహిళలను అవమానపరిచేలా వైసీపీ నేతలు వ్యవహారిస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో చాలామంది వైసీపీ నేతలకు బెయిల్ దొరకటం లేదని చెప్పారు.శనివారం అమరావతిలో మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడారు. కేవలం ఓ వ్యక్తికి బెయిల్ దొరికితేనే అంతా బాగున్నట్లుగా వైసీపీ నేతలు ప్రవర్తించటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కూటమి సర్కార్ ఏడాది పాలనలో తమకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ఏడాది పాలనలో అమలు చేశామని ఉద్ఘాటించారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి దారులు ఏపీ నుంచి పారిపోయారని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. విద్యావిధానం పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు స్కిల్ డెవలప్ చేస్తున్నామని అన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని అన్నారు. తల్లికి వందనం పథకాన్ని ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున ఎవరూ అమలు చేయలేదని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. తల్లికి వందనంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉన్నా పథకం అమలు చేశామని తెలిపారు. వైసీపీ అమ్మబడికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిందని.. పిల్లలందరికీ ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రతిపక్షం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష పార్టీ దేశంలో కేవలం వైసీపీనేనని విమర్శలు చేశారు. తల్లికి వందనంలో రూ. 2 వేలు మంత్రి నారా లోకేష్ జేబులో వేసుకుంటు-న్నారని వైసీపీ నేతలు అన్నారని.. ఈ విషయంలో లోకేష్ సవాల్కి సిద్ధమా అంటే వారు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. రూ. 34 వేల కోట్లు- ఏడాదిలో పెన్షన్ కిందా ఇచ్చామని చెప్పారు. వైసీపీ హయాంలో ఏ పథకాలు ఇచ్చారో తెలుసుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి రూ. 1.04లు ఇచ్చామని గుర్తుచేశారు. జగన్ హయాంలో కేవలం రూ.64 వేలు మాత్రమే ఇచ్చారని.. పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించారా అని మంత్రి పార్థసారథి ప్రశ్నించారు. 'కూటమి పాలనలో తల్లికి వందనం, ఫీజ్ రీయింబర్స్మెంట్ ఇస్తున్నాం. మా ప్రభుత్వంలో పిల్లలను చదివించి, వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండండి

**కార్డియాలజిస్ట్ డాక్టర్ దుర్గాప్రసాద్ రెడ్డి**

**బెంగళూరు (మహదేవపుర) జై భీమ్ న్యూస్ :**

నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి గుండె సమస్యలు మరియు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కార్డియాలజిస్ట్ డాక్టర్ దుర్గాప్రసాద్ రెడ్డి అన్నారు. వైట్‌ఫీల్డ్‌లోని వైదేహి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గుండెపోటు కేసుల సంఖ్య పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. నేటి యువత తమ జీవనశైలిని మార్చుకోవాలి. దైనందిన జీవితంలో తేలికపాటి వ్యాయామం చేయడం, ప్రతిరోజూ పుష్కలంగా స్వచ్ఛమైన నీరు తాగడం, ధూమపానం, మద్యం, పొగాకు మరియు ఇతర చెడు అలవాట్లకు బలైపోకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన సూచించారు. వైద్య రంగంలోకి వస్తున్న విద్యార్థులు మాట్లాడుతూ డబ్బు సంపాదించడానికి వైద్య రంగానికి రాకండి, ప్రజలకు సేవ చేయడానికి రండి మరియు డాక్టర్ కావాలనే మీ కలలను నెరవేర్చుకోండి అని అన్నారు. కర్ణాటక రాష్ట్ర కిక్‌బాక్సింగ్ అధ్యక్షుడు పునీత్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ దుర్గాప్రసాద్ రెడ్డి 15 వేలకు పైగా గుండె శస్త్రచికిత్సలు మరియు 40 వేలకు పైగా చిన్న శస్త్రచికిత్సలు చేశారని మరియు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చేర్చడం సహా వందలాది అవార్డులు మరియు వేలాది గౌరవాలను అందుకున్నారని అన్నారు.



ప్రతిష్ఠాత్మక టైమ్ 100 మ్యాగజైన్‌లో కూడా ఆయన గురించి నివేదించబడింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర కిక్ బాక్సింగ్ అధ్యక్షుడు వినోద్ రెడ్డి, కిక్ బాక్సర్లు సాగర్, ఖురేషి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

**ఓంకార్ భవన్ లో జరిగిన సభలో వివిధ పార్టీ ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**

**ర్యాలీని అడ్డుకున్న పోలీసులు**

**హనుమకొండ: (జై భీమ్ న్యూస్)**

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు వరంగల్ ఓంకార్ భవన్ లో ఆ పార్టీల జిల్లా నాయకులు సభ నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్ సిపిఎం జిల్లా నాయకులు వలదాసు దుర్గయ్య సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి యాదగిరి న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నున్న అప్పారావు సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు మోడెం మల్లేశం ,పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు రమేష్ చందర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ హనుమకొండ వరంగల్ జిల్లా అధ్యక్షులు జనగాం కుమార స్వామి భారత్ బచావో జిల్లా నాయకులు ప్రవీణ్ రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు జన్ను కుమారస్వామి తదితరులు మాట్లాడారు.మోడీ ,అమిత్ షా ప్రభుత్వం మధ్య భారతంలో మావోయిస్టుల అణచివేత పేరున వందల మంది మావోయిస్టులు ఆదివాసులను చంపి వేస్తున్నది. రాజ్యాంగ ప్రకారం నడవాల్సిన బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక శక్తిగా పనిచేస్తుందని వారు విమర్శించారు . ప్రజాస్వామ్యం పట్ల మోడీకి గౌరవం లేదని బడా కార్పొరేట్ శక్తులు అయిన అంబానీ ఆదానిలకు అనుకూలంగా పరిపాలన సాగిస్తుందని వారు ధ్వజమెత్తారు.మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించినా మోడీ ప్రభుత్వం యొక్క హత్యాకాండ ఆగలేదని వారన్నారు. ఆదివాసీలు మావోయిస్టులు ఈ దేశ పౌరులు కాదా అని ప్రశ్నించారు?గతంలో దేశంలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన ఉద్యమ సంస్థలతో చర్చలు జరిపిన సందర్భాలు ఉన్నాయని ఇప్పుడు మాత్రం మోడీ ప్రభుత్వం చర్చలకు తావు లేకుండా నిరంకుశ విధానాలను అమలు చేస్తున్నదని వారు అన్నారు. మావోయిస్టుల ఆదివాసుల హననాన్ని ఆపివేసి వారితో చర్చలు జరపాలని వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలని ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

**ర్యాలీని అడ్డుకున్న పోలీసులు..**

అనంతరం ఆయా పార్టీ ప్రజాసంఘాల నాయకులుఓంకార్ భవన్ నుండి వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ వరకుర్యాలీ తీయడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. కొంతసేపు పోలీసులకు నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది. అయినప్పటికీ ర్యాలీ జరగనివ్వమని పోలీసులుతేల్చి చెప్పారు రోడ్డు పైకి వచ్చిన నాయకులు అక్కడే మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ నగర కార్యదర్శి బాశుమియా, ఎం సి పి ఐ యు నగర కార్యదర్శి సుంచు జగదీష్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎలకంటి రాజేందర్ భారత్ బచావో నాయకులు వెంగల్ రెడ్డి ఓం బ్రహ్మం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ అరుణోదయ నాయకులు నలిగంటి పాల్ భైరబోయిన ఐలయ్య సుమన్ లతోపాటు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో రోట వైరస్ వ్యాక్సిన్ ప్రారంభం





**డాక్టర్ సాంబశివరావు డిఎంహెచ్ఓ వరంగల్**

**వరంగల్ జిల్లా జేపీ న్యూస్**

శనివారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేశాయిపేటలో రోట వైరస్ వ్యాక్సిన్ ప్రారంభించి మాట్లాడుతూ నోటి ద్వారా ఇచ్చే ఒక రోటా వైరస్ వ్యాక్సిన్ ఒక్క వాయల్లో 2 డోసేస్ ఉంటాయి, బిడ్డ పుట్టిన 6 ,10,14 వారాల వయసులో ఈ వ్యాక్సిన్ ఇస్తారు. తీవ్ర నీళ్ల విరేచనాలు వాంతులు, జ్వరం, కడుపునొప్పి, మూత్ర విసర్జన తగ్గడం, బరువు తగ్గడం లాంటి వాటిని నిరోధించడం కోసం రోటా వైరస్ వ్యాక్సిన్ చాలా ఉపయోగపడుతుంది అని తెలిపారు. జిల్లాలో అర్హత కలిగిన పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ నేటి నుండి ప్రారంభించామని తెలిపినారు. తర్వాత గీసుకొండ మండల పరిధిలోని కొమ్మాల, సింగ్య తండా లలో పర్యటించి వ్యాక్సినేషన్ కేంద్రాలను పరిశీలించడం జరిగినది. వైద్య ఆరోగ్య సిబ్బంది సూచనలతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ వ్యాక్సిన్ తమ పిల్లలకు ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్, వైద్యాధికారులు, సీసీ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# బల్మూరు వెంకట్‌కి శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ చైర్మన్ దేశిని అయిలయ్య గౌడ్

**హన్మకొండ జిల్లా(కమలాపూర్) జై భీమ్ న్యూస్**

ఎమ్మెల్సి బల్మూరు వెంకట్ కి టిపిసిసి ఉపాధ్యాక్షులుగా నియామకం అయినా సందర్భంగా వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన అమలాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య గౌడ్, కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



## తాళ్లపెల్లి నరేష్‌ను సన్మానించిన డిసబుల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా



**హనుమకొండ: (జై భీమ్ న్యూస్)**

హనుమకొండలోని దివ్యాంగుల సదనంలో డిసబుల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మహ్మద్ యాకుబ్ పాషా, కుర్సా మాజీ జనరల్ సెక్రటరీ డాక్టర్ మిద్దెపెల్లి రాంబాబు ల ఆధ్వర్యంలో కేయూ రాజనీతి శాస్త్రంలో ఇటీవలే డాక్టరేట్ పొందిన తాళ్లపెల్లి నరేష్ ను ఘనంగా సన్మానించారు తదనంతరం వారు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించాడని, కుర్సా అధ్యక్షుడిగా స్కాలర్స్ కు ఫీజులు తక్కువ చేయించారని, కేయూ హాస్టల్స్ సమస్యలను పరిష్కరించారని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్, గాడిపల్లి ప్రశాంత్, రాజ్ కుమార్,పసునూరి సంతోష్, పోకల శ్రీశైలం, బాను ప్రసాద్, రాకేష్, రాజు,అరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమైన చట్టాలను పాఠ్యాంశాల్లో చేర్చాలి

**ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్ గౌడ్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రాథమిక విద్య నుంచి ముఖ్యమైన చట్టాలను పాఠశాలలో బోధించాలని, పిల్లలకు చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఈ సమాజంలో ఎంతో ఉందని ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్ గౌడ్ అన్నారు. హనుమకొండ జిల్లా నయీమ్ నగర్ లోని షైన్ హై స్కూల్లో జరిగిన వినియోగదారుల హక్కుల చట్టం అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ముఖ్యమైన చట్టాలు పై సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సమాజంలో ఎలాంటి సేవ లోపాలు జరిగిన వెంటనే వినియోగదారులు చట్టాన్ని ఆశ్రయించి న్యాయం పొందవచ్చు అని అన్నారు. సామాన్యుడి చేతిలో వినియోగదారుల చట్టం అద్భుతమైన ఆయుధం లాంటిదని మరియు సమాజంలో అక్రమాలు,కల్తీ వ్యాపారాలు ,మోసాలు, సేవ లోపాలు పైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ హనుమకొండ, వరంగల్ జిల్లా చైర్మన్ టి.ప్రభాకర్, వైస్ చైర్మన్ మేరుగు రాధా క్రిష్ణ గౌడ్,టీ పూర్ణచంద్రరావు, చిగుమల మౌనిక, ఆర్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ కవితా రాణి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బొమ్మ మహేష్ గౌడ్‌ని సన్మానించిన కమలాపూర్ మండల కాంగ్రెస్ కమిటీ

**టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ వైస్ చైర్మన్ దేశినే ఐలయ్య గౌడ్**



**కరీంనగర్ జిల్లా (హుజురాబాద్) జై భీమ్ న్యూస్**

ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, టిపిసిసి ఉపాధ్యక్షులుగా పదవి వచ్చిన సందర్భంగా కమలాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి పూల బొకే అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు హనుమాన్ ప్రసాద్ బోయిని, కమలాపూర్ మత్స్య శాఖ ప్రెసిడెంట్ అబ్బరబోయిన అనిల్, కమలాపూర్ ఎన్ ఎస్ బి ఐ మండల ప్రెసిడెంట్ బొంకరి కుమార్, విరాట్ మాధవరెడ్డి, విరాట్ రూపా దేవి, కమలాపూర్ సీనియర్ నాయకులు దేశిని ప్రకాష్, దేశిని ప్రకాష్, దేశిని పవన్ కళ్యాణ్, దేశిని వీరయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నాటుసారా స్థావరాలపై, పటిక బెల్లం రవాణా పై ఎక్సైజ్ అధికారుల దాడీ

ఎక్సైజ్ సిఐ చిరంజీవి



**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అనంతారం నుండి మొగిలిచర్ల మధ్యనున్న అటవీ ప్రాంత పరిసరాలలో నాటుసారా స్థావరాలపై, బెల్లం పటిక రవాణా పై మహబూబాబాద్ ఎక్సైజ్ సిఐ చిరంజీవి ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్ఐ అశోక్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో చిత్తూరు నుంచి మహబూబాబాద్ జిల్లాకు నల్లబెల్లం, పటిక సారాయి తయారీ కొరకు రవాణా చేస్తున్న భారత్ బెంజ్ వ్యాన్ వాహనం, 180 బస్తాల నల్లబెల్లం 90 క్వింటాల నల్లబెల్లం, 20బస్తాలలో 10క్వింటాల పటిక, 60 లీటర్ల సారాయి, 2 మొబైల్ ఫోన్లు సీజ్ చేసి సారా తయారీకి సిద్ధంగా ఉన్నటువంటి 1,000లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసారు. ఈ..నేరానికి పాల్పడినటువంటి ముగ్గురు గుగులోత్ అశోక్ రేకుల తండా, కురవి మండలం, నీలం వీరన్న మొగిలిచర్ల, కురవి మండలం, సంగు నరేష్ కాపుగల్లు గ్రామం, కోదాడ మండలం మహబూబాబాద్ జిల్లాల ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరుచగా వీరికి 14 రోజుల రిమాండ్ విధించారు. సుమారు 20 లక్షల రూపాయల విలువచేసే ప్రాపర్టీ సీజ్ చేయటం జరిగింది. గత కొంత కాలంగా వీరు ముగ్గురు కలిసి ఈ అక్రమ సారాయి, బెల్లం వ్యాపారం చేస్తున్నారు. కోదాడకు చెందిన కోనేరు మురళీ మోహన్ పరారీలో ఉన్నారు. ఈ..దాడులలో ఎక్సైజ్ సిఐ చిరంజీవి, ఎస్ఐ అశోక్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుళ్ళు శేఖర్, షాలెంరాజ్, శ్రీనివాస్, రవి, వెంకటనర్సయ్య, సత్యనారాయణ రాజు పాల్గొన్నారు. పెద్దమొత్తంలో నల్లబెల్లం, పటిక,వ్యాన్ లను సీజ్ చేసినందుకు వరంగల్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు, డిపిఈఓ మహబూబాబాద్ కిరణ్ లు మహబూబాబాద్ స్టేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## హత్య కేసులో నిందుతుడిని అరెస్ట్ చేసిన కేయూ పోలీసులు

వివరాలు వివరించిన ఏసీపీ నర్సింగరావు




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

హనుమకొండ ఏసీపీ పి. నర్సింహరావు కేసు వివరాలు తెలుపుతూ పెగడపల్లి గ్రామస్తుడు చల్లా శ్రీనివాస్ రెడ్డి (69), తండ్రి ఎల్లా రెడ్డి తన రెండవ భార్య మృతురాలు చల్లా రెడ్డి పెగడపల్లి గ్రామంను తన సరోజన(55) భార్య కుమారుడు చల్లా భూపాల్ రెడ్డి(45) తండ్రి శ్రీనివాస్ రెడ్డి పెగడపల్లి గ్రామం, హసన్ పర్తి మండలం అనే వ్యక్తి గొడ్డలితో నరికి చంపినాడని దరఖాస్తు ఇవ్వగా కేయూ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్ రవి కుమార్ కేసు నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తుడిని 24 గంటల్లో పట్టుకున్నాడు. నేరస్తుడు చల్లా భూపాల్ రెడ్డి విచారణలో తన తల్లి వనమ్మ చనిపోయిన తరువాత తన తండ్రి చల్లా శ్రీనివాస్ రెడ్డి రెండవ వివాహంగా మృతురాలు సరోజను పెండ్లి చేసుకున్నాడని వీరికి ఇద్దరు ఆడ పిల్లలు పుట్టిన తరువాత నేరస్తుడిని తన చిన్నతనం నుండే సరిగ్గా చూసుకోలేదని తన ఇద్దరి ఆడ పిల్లలకు మరియు అల్లుళ్ళకు తనకు తెలియకుండా 3.5 ఎకరాల భూమిని పట్టా చేయడంతో అప్పటి నుండి జరిగిన గొడవలను జరుగుతున్నాయి. గత 10 రోజుల క్రితం శ్రీనివాస్ రెడ్డి కాలు విరిగి వ్యవసాయం చేయలేని పరిస్థితిలో ఉండడంతో తన తండ్రికి చెందిన 2.5 ఎకరాల భూమిని కౌలుకు చేస్తానని అంటే మృతురాలు సరోజన వద్దు అని తన అల్లుళ్ళు చేస్తారని గొడవ చేయడంతో మృతురాలికి, నిందితుడికి మధ్య గొడవ జరిగింది. అదే రోజు రాత్రి పక్కా ప్లాన్ తో ఈ నెల 11వ రోజు రాత్రి అందాద 10:00 గంటల సమయంలో మృతురాలు బయటకు వెళ్లి ఇంటికి వస్తుండగా ఇంటి గేటు లోపలికి రావడంతో కాపు కాసిన నేరస్తుడు గొడ్డలితో మృతురాలు తలపై, ఇతర చోట్ల నరికి చంపినట్లు విచారణలో తెలిపిన నేరస్తుడిని ఈ నెల 13న సాయంత్రం 5.40 గంటలకు పట్టుకుని అతని వద్ద నుండి గొడ్డలిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి కేసును కేవలం 24 గంటల్లోనే చేధించి నేరస్తుడిని పట్టుకున్న కేయూ ఇన్స్పెక్టర్ ఎస్ రవి కుమార్, ఎస్ఐలు రవీందర్, శ్రీకాంత్ మరియు వారి సిబ్బందిని ఏసీపీ ప్రత్యేకంగా అభినందించి శిక్ష పడే విధంగా అన్ని రకాల సాక్షాధారాలు సమీకరించి ఛార్జ్ షీట్ వేయాల్సిందిగా అదేశించారు.

# గెరిల్లా పోరాట యోధుడు ఎర్నస్టో చేగువేరా..

సామాజిక పురోగతికి సోషలిజమే మార్గం
ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా చేగువేరా 97వ జయంతి
ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గెరిల్లా పోరాట యోధుడు, ధైర్యశాలి, మూర్తీభవించిన మానవత్వం వంటి విలువలు కలిగిన మహనీయుడు ఎర్నస్టో చేగువేరా అని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర అన్నారు. చేగువేరా 97వ జయంతిని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయం(సత్య నారాయణ రెడ్డి భవన్)లో చేగువేరా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ క్యూబాలో జన్మించిన చేగువేరా కేవలం తన దేశానికే కాక అనేక దేశాలలో పర్యటించి పెట్టుబడిదారీ వ్యవస్థపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన గొప్ప యోధుడు అని వారు ఉద్ఘాటించారు. వంద పండ్లను ఒక్కడే దాచుకోవడం క్యాపిటలిజం– ఉన్నదాంట్లో అందరూ పంచుకోవడం కమ్యూనిజం అని చెప్పిన చేగువేరా మాటలు ప్రజా ఆకాంక్షలకు అద్దం పడుతుందని వారు అన్నారు. చేగువేరా అమెరికన్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించాడని వారు అన్నారు. విప్లవం అనేది పక్వానికొచ్చినప్పుడు కిందపడే ఆపిల్ పండుకాదని–మనమే దాన్ని పోరాడి సాధించుకోవాలి అన్న చేగువేరా మాటలు నేటి ప్రపంచానికి పోరాట పటిమను చూపుతుందని వారు ఉద్ఘాటించారు. విప్లవం అనేది పక్వానికొచ్చినప్పుడు కిందపడే ఆపిల్ పండుకాదని... మనమే దాన్ని పోరాడి సాధించుకోవాలన్నారు. ముఖ్యంగా స్థానిక ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసి, వారిని విప్లవోద్యమం వైపు మళ్ళించకుండా విప్లవాన్ని విజయవంతం చేయడం అసాధ్యమని చే చెప్పారన్నారు. రైతాంగం, కార్మిక వర్గం అనే రెండు పట్టాలమీద విప్లవమనే రైలు ప్రయాణం చేయాల్సి ఉంటుందని, తడిమట్టి ముద్ద, మార్క్సిజం మౌళిక భావనలు రెండూ ఒక్కటే అన్నారు. కుమ్మరి కళాకారుని చేతుల్లో ఆ చక్రం మీద మనిషి అవసరం కోసం వివిధ ఆకృతుల్ని రూపొందించినట్లుగా ఆయా సమాజాల భౌతిక పరిస్థితుల్ని బట్టి మార్క్సిజాన్ని అన్వయించుకోవచ్చన్నారు. ఎన్ని రాజకీయ అభిప్రాయాలున్నా, సైద్ధాంతిక విభేదాలున్నా అంతిమంగా ప్రజల విముక్తే విప్లవకారుడి ధ్యేయం కావాలన్నారు. విత్తు నాటే ముందు వాన కురవాలి... పిడుగు పడే ముందు ఉరుము గర్జించాలి. ఒక విప్లవానికి ముందు త్యాగాలు జరిగి తీరాలని చే అనేక సందర్భాల్లో చెప్పారన్నారు. క్యూబా దేశంలో విద్య, వైద్యం ఉచితమని ఈ దేశాన్ని ఆదర్శంగా తీసుకుంటే ప్రపంచ దేశాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. చేగువేరా తాను జీవితాంతం ఏ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడాడో అదే అతన్ని ఫ్యాషన్ ఐకాన్ గా మార్చేసి,ఆయన పేరు మీద నేటికీ వందల కోట్ల వ్యాపారం చేయడం విషాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ వెంకటేశ్వర్లు, నానబాల రామకృష్ణ, బిజ్జ శ్రీనివాసులు, టి. సత్య ప్రసాద్, పేరబోయిన మహేందర్, శ్రీమాన్, కొండల్, రాష్ట్ర సమితి సభ్యులు ఎల్లంకి మహేష్, ఉపేంద్ర, సల్మాన్ బేగ్, శివ కుమార్, రాజేష్, మహమూద్, మాజీద్, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడంలో ప్రతిఒక్కరికి అవగహన కలిగి ఉండాలి






డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రక్తదానం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి అపోహలకు లోనవ్వకుండా అర్హులైన ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య సూచించారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఈరోజు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆవరణలో గల బ్లడ్ బ్యాంకు నుండి నిర్వహించిన ర్యాలీని ఆయన జిఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్ మోహన్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సంవత్సరం గివ్ బ్లడ్, గివ్ హోప్: టూగెథెర్ వీ సేవ్ లివ్స్ అనే నినాదంతో అంటే రక్తదానం చేద్దాం నమ్మకాన్ని కలిగిద్దాం – కలసికట్టుగా ప్రాణాలను కాపాడుదాం అనే నినాదంతో ప్రతి ఒక్కరిలో రక్తదానం గురించి అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ బ్లడ్ గ్రూప్ ఏంటో తెలుసుకుని ఉండాలన్నారు. ర్యాలీ అనంతరం హాజరైన వారితో రక్తదానానికి కట్టుబడి ఉంటాం అనే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. బ్లడ్ బ్యాంకులో నిర్వహించిన రక్తదాన శిబిరంలో డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య రక్తదానం చేయడం జరిగింది. అలాగే తనతో పాటు పదవ సారి రక్తదానం చేసిన 104 ఉద్యోగి కందుకూరి క్రాంతి కుమార్, నాలుగుసార్లు రక్తదానం చేసిన ఆడెపు రాజేంద్ర ప్రసాద్ లను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ ఎడ్యుకేషన్ అధికారిగా పనిచేస్తున్న శ్రీ సందెల శ్రీనివాస్ ఇప్పటికే 49 సార్లు రక్తదానం చేయడాన్ని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్మోహన్ రావు, డాక్టర్ గీత, ఇంచార్జ్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిఖిల జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, సిహెచ్ఓ ప్రేమలత , పీహెచ్ఎన్ లీల, జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థ నుండి రామకృష్ణ కమలాకర్, 108 జిల్లా మేనేజర్ లక్ష్మణ్ జిల్లాసూపర్ వైజర్లు రామేశ్వరి, బజిలీ సమ్మ, బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్లు మధు ,స్రవంతి అనిల్ఐ సి టి సి కౌన్సిలర్లు ఆర్ సురేష్, రాజేష్ , ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్

**హుస్నాబాద్. జై భీమ్ న్యూస్**





హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంఎల్కతుర్తి మండలంలోని జగన్నాథ్ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించినటువంటి ఇల్లందుల సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం తో పాటు ఆర్థిక సహాయం అందించిన ఆపద్బాంధవుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ మరణించినటువంటి ఇల్లందు సుధాకర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనచోదకులకు ఏటూరునాగరం పోలీసు వారి హెచ్చరిక

**ఏటూరు నాగారం. జై భీమ్ న్యూస్**

ములుగు జిల్లా ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి గ్రామాలు చిన్న బోయినపల్లి రొయ్యూరు ముళ్లకట్ట ఇతర గ్రామాల ప్రజలు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి ఒకే ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించకూడదు అలాగే వాహనాలకు సంబంధించిన పేపర్స్ ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా ఉండాలని ఏటూరు నాగారం ఎస్ఐ రాజ్ కుమార్ ప్రకటనలో తెలియజేయడం జరిగింది. రేపటి నుండి స్పెషల్ డ్రైవ్ కండక్ట్ చేసి హెల్మెట్ లేని వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై రాజకుమార్ హెచ్చరించడం జరిగింది.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# జన సంద్రంలా మారిన చెన్నూర్ నియోజకవర్గం

**మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారి చెన్నూర్ నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన డా. వివేక్ వెంకటస్వామికి ప్రజల నుంచి ఘనస్వాగతం**

**మంచిర్యాల జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రిగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన డా. వివేక్ వెంకటస్వామి తన నియోజకవర్గమైన చెన్నూర్ లో తొలిసారి పర్యటించారు. ఈ సందర్భంగా జైపూర్ ఎక్స్ రోడ్, ఇందారం, రసూలుపల్లి, భీమారం, కృష్ణంపేట, చెన్నూరు పట్టణం, రామకృష్ణాపూర్, మందమర్రిలలో భారీ జన సందోహం ఏర్పడింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు పెద్దఎత్తున రోడ్లపైకి వచ్చి మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు గజమాలలు డీజేలు, బ్యాండ్ బాజాలు, డ్యాన్సులతో సభలు, ర్యాలీలను నిర్వహిస్తూ జయజయహేలు పలికారు. ప్రతిగ్రామంలో ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి, తమ హృదయపూర్వక ప్రేమను వ్యక్తపరిచారు. చెన్నూరు పట్టణ కేంద్రంలో పలు చోట్ల బాణాసంచా కాల్చి, పూలవర్షంతో మంత్రిని సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి డా. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మీలో ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీరు చూపిన ఈ ప్రేమకు నేను మరింత పని చేసి చూపిస్తాను. ఇసుక దందా పూర్తిగా అడ్డుకున్నాను, నైతికతతో అభివృద్ధికి కృషి చేస్తాను. గత ప్రభుత్వాల అవినీతి మూలంగా మీరు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలనలో పారదర్శకత తీసుకువస్తోంది. ప్రతీ గ్రామానికి రూ.50 లక్షల నిధులు కేటాయించనున్నాం. విద్య, ఆరోగ్యం, రహదారులు, ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించబోతున్నాం. సోమనపల్లి గ్రామంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతోంది. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తా.. పర్యటనలో జైపూర్ టు చెన్నూరు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించగా, పలుగ్రామాల్లో స్వాగత సభలు, అభినందన కార్యక్రమాలు జరిగాయి. భీమారం మండల కేంద్రం, పెద్దకల్వల, పెద్దపల్లి పట్టణం, గజ్వేల్, కరీంనగర్, సిద్దిపేట వంటి ప్రాంతాల్లోనూ మంత్రికి అభిమానంతో స్వాగతం పలికారు.



## చుట్టపు చూపుగా వచ్చి మెడలో గొలుసు దొంగలించిన నిందితులు అరెస్ట్



**వర్ధన్నపేట. జై భీమ్ న్యూస్**

గ్రామానికి చుట్టపు చూపుగా వచ్చిన మహిళ ఇంటి ముందు ఉన్న వృద్ధురాలు మెడలో బంగారు గొలుసు అపహరించి తన లవర్ సహాయంతో పారిపోయింది నిందితులను పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన పేరాంబుదురు సుజాత తన ఇంటి ఎదురుగా ఉన్న తన ఆడబిడ్డ మనవరాలు ఖమ్మం కు చెందిన రామాయణం హేమలత పది రోజుల క్రితం చుట్టం చూపుగా వచ్చింది తన అమ్మమ్మని డబ్బులు కావాలని అడగక తన వద్ద లేవని చెప్పింది దీంతో తాగుడుకు బానిసై జల్సాలు కోసం ఈ నెల 11న రాత్రి 10 గంటలకు సుజాత ఇంటి ముందు నిలబడి ఉండగా తన వద్దకు వెళ్లి మాట్లాడినట్టు నటిస్తూ తన మెడ పిసికి అరవకొండ నోరుమూసి కింద పడేసి మెడలో ఉన్న మంగళసూత్రం తాడును తెంపుకొని పారిపోయింది మంగళసూత్రం కొట్టివేయాలని నిర్ణయించుకున్న హేమలత ముందుగా అక్రమ సంబంధం పెట్టుకున్న తన లవర్ పీడియాల రాముకు ఫోన్ ద్వారా ప్లాన్ మొత్తం చెప్పి నల్లబెల్లి గ్రామ శివారులో వేచి ఉండమని చెప్పింది సుజాత మెడలో బంగారు గొలుసు తెంపుకొని పరిగెత్తి గ్రామ బయట ఎదురుచూస్తున్న తన లవర్ పిడియాల రామ్తో కలిసి బండిపై ఖమ్మం వెళ్లి అక్కడ రెండు రోజులు ఉన్నారు కాగా శనివారం వరంగల్ లో బంగారం అమ్మడానికి ఉదయం 6 గంటలకు వర్ధన్నపేట శివారు ఆల్ ఫోర్ స్కూల్ వద్దకు చేరుకొనే సరికి పోలీసు వాహనాలు తనిఖీలు చేస్తుండగా వారు పారిపోయే ప్రయత్నం చేశారు వారిని పట్టుకున్న పోలీసులు పంచుల సమక్షంలో విచారించగా చోరీ విషయం తెలిపారు వారి నుంచి 24 గ్రాముల బంగారు మంగళసూత్రం %ం 24 టఎ% 8408 నెంబర్ గల స్కూటీని స్వాధీనం చేసుకుని వారిని రిమైండ్ కు తరలించారు కేసును చేదించడంలో ప్రతిభ కనపరచిన ఎస్సై మెరుగు రాజు కానిస్టేబుల్ సురేష్ రంజిత్ కల్పన స్వాతి లను వర్ధన్నపేట సిఐ కే శ్రీనివాస్ అభినందించారు.

## ఎపిలో డిఎస్సీ పరీక్షలు వాయిదా

**జూలై 1,2 తేదీలకు మార్పు**

**అమరావతి,జూన్14(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ లో ఈ నెల 20,21 తేదీల్లో జరగాల్సిన డీఎస్సీ పరీక్షలు వాయిదా పడ్డాయి.జులై 1,2 తేదీల్లో ఈ పరీక్ష నిర్వహిస్తామని డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంటర్నేషనల్ యోగా ను ఘనంగా నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. జూన్ 21న విశాఖలో జరిగే యోగా కార్యక్రమానికి ప్రధాని మోదీ రానున్నారు. సాగర తీరంలో సుమారు 5 లక్షల మందితో యోగాసనాలు వేయించేందుకు చర్యలు చేపట్టారు. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తలపెట్టడంతో అధికారులందరూ ఆ కార్యక్రమంలో ఉంటారు. . ట్రాన్స్పోర్ట్ కూడా తక్కువ అందుబాటు-లో ఉంటు-ంది. అలాంటి సందర్భంలో పరీక్షలు పెడితే అభ్యర్థులు ఇబ్బంది పడతారని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. యోగా డే సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను దృష్టిలో ఉంచుకుని వారి రాకపోకలకు అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో ఈ పరీక్షల తేదీలు మార్చినట్లు- తెలిపారు. ఈ అభ్యర్థులకు జులై 1, 2 తేదీల్లో పరీక్ష నిర్వహిస్తామని, దీనికి సంబంధించి పరీక్షా కేంద్రాలు, పరీక్ష తేదీలు మార్చిన హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంచుతామని కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అభ్యర్థులు మార్చిన హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకొని దాని ప్రకారం పరీక్షలకు హాజరు కావాలని తెలిపారు.

## జల్సా రాయుళ్ల జాడెక్కడ

**గుంజేడులో గంతులేస్తున్న మల్లన్న ఆలయ అధికారులు, సిబ్బంది**
**సహపంక్తి భోజనంలో అధికారులు**
**తిండి తాగుడుకు ప్రాధాన్యత పెరుగుతుందా**
**భక్తిశ్రద్దాలనుబజారికిడుస్తున్న అధికారులు**
**భక్తుల రూపంలో వస్తున్న సొమ్ముకు లెక్కలున్నాయా**
**గొర్రెపోతుల దావత్ గమ్మతిగుంది**
**ఆలయాన్ని గాలికోదిలేసి గుంజేడు పార్టీలో ఊరకలేస్తున్నారు**
**తక్షణమే మంత్రి కొండా సురేఖ,ఎమ్మెల్యే నాగరాజు స్పందించి అధికారులను సస్పెండ్ చేయాలి**



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ప్రముఖ పుణ్యక్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంపై ప్రభుత్వం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.శనివారం మల్లన్న ఆలయ అధికారులు గుంజేడు లో గొర్రెపోతు దావత్ చేసుకున్నారు.దాదాపుగా 8 కోట్ల ఆదాయాన్ని గాలికివదిలేసి సుక్కముక్కపై అభిమానం పెంచుకొని సిబ్బందిని తాగుడుకు బానిసగా ఆలయ అధికారులు మారుస్తున్నారు.తాత్కాలిక వర్కర్లతో ఆలయాన్ని ఒప్పచెప్పి గుంజేడులో మైకం లో మునిగిపోయారు.దైవభక్తిని ఆస్తుల సంపాదన కోసమే వాడుకోవడమే కాకుండా ఆలయానికి కేటాయించాల్సిన సమయాన్ని ఆనంద పరవశంలో మునిగి తెలడానికి ఉపయోగిస్తూ సమయ పాలనను వృధా చేయడమే కాకుండా శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం కీర్తి ప్రతిష్టలను భంగం కలిగిస్తున్న ఆలయ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని గతంలో పలు రకాల విమర్శలు వచ్చినప్పటికి రాజకీయ నాయకుల అండదండలతో తిరుగులేని అధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. భక్తుల దైవ భక్తిని ఆసరాగా చేసుకొని అర్చక అధికార ముసుగులో తిరుగులేని ఆస్తులు సంపాదిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నప్పటికి ప్రభుత్వ ముఖ్య రాజకీయ నాయకుల మేరుబానితో మమ్మల్ని ఎవ్వరు ఏం చేయలేరాని వీర్రావిగుడు తన్నాన్ని ప్రదర్శించడం ఆలయానికి విచేస్తున్న వేలాది లక్ష లాది భక్తులు తట్టుకోలేకపోతున్నారు. స్వయంగా దేవాదాయ శాఖ మంత్రి ఇలాఖలోనే ఇంతటి మోసాలు జరుగుతుంటే అధికారుల చేతివాటానికి అలవాటు పడుతున్న రాజకీయ నాయకులు దైవ భక్తికి ఇచ్చే ప్రాధాన్యత కన్నా చేతి వాటలకు ఇచ్చే ప్రాధాన్యతకే ఎక్కువ మర్యాదలు ఇస్తున్నందున లక్షణంగా రాజకీయ అండదండలతో మల్లన్న ఆలయ అధికారులు తీవ్రమైన అరాచకాలు కొనసాగిస్తున్నారని భక్తులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళితే డ్యూటీలు డుమ్మా కొట్టి గుంజేడు లో గంతులు వేస్తూ దావత్ లలో మునిగి తేలిన విషయాలు బయటకు రావాలి.మల్లన్న ఆలయ అధికారులపై వస్తున్నా విమర్శల పట్ల తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ కమిషనర్ వివరణ కోరగా తప్పకుండా ఋజువైతే తప్పకుండా చర్యలు తీసుకుంటానాని హామీ ఇచ్చారు.

**ఆలయ అవినీతిపై నిగ్గు తేల్చండి**
**లిమల్లన్న సొమ్మును మనిషింత పంచుకుతున్నారు**
**ఆధారంతో అవినీతి తేల్చండి**
**ప్రత్యేక కథనాలు త్వరలో..**

## జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 8344 కేసుల పరిష్కారం

**మహబూబాబాద్. జై భీమ్ న్యూస్**



లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో కృషి చేసిన పోలీస్ అధికారులను,సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ మహబూబాబాద్ .జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు అయిన అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న ఐపీసీ కేసులు 641.. సైబర్ క్రైం కేసులు 27.. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు లు 1124, ఎంవీ యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 465..ఈ పెట్టి కేసులు 1087. రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి జూన్ 14 శనివారం రోజున నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి లోక్ అదాలత్ లో మహబూబాబాద్ జిల్లా పరిధిలో 8344 కేసులు పరిష్కరించడం జరిగిందని, కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని,కోర్టు కనిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ అభినందించారు.

## బండి కుమారస్వామిపై పిడి యాక్ట్ నమోదు చేసి నగర బహిష్కరించాలి

**ప్రజా సంఘాల నాయకులు**
**సంఘీ ఎలేందర్ జేరుపోతుల విల్సన్**



**జై భీమ్, జూన్ 14 వరంగల్**

ఈనెల 9 సోమవారం రోజున బండి కుమార్ స్వామి పులి రంజిత్ రెడ్డి తాళ్ల మల్లేశం పోలేపాక కుమారస్వామి భూమి విషయంలో బెదిరింపులకు గురి చేయగా వారి బెదిరింపులకు భయపడి వంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేయడమైనది 80% కాలిన గాయాలతో వరంగల్ ఎంజీఎంయందు చికిత్స పొందుతున్న పోలేపాక కుమారస్వామి ని దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంఘీ ఏలేందర్ మరియు మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర నాయకులు జేరిపోతుల విల్సన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సమ్మయ్య , కుమారస్వామి ని పరామర్శించి ఎంజీఎం సూపర్డెంట్ తో మాట్లాడి మెరుగైన చికిత్సను అందించాలని కోరడమైనది తదనంతరం వారు మాట్లాడుతూ గత ఆరు రోజుల క్రితం పోలేపాక కుమారస్వామి దుండగుల బెదిరింపులకు భయపడి ఆత్మహత్య ప్రయత్నం చేయగా నిందితులను ఇంతవరకు అరెస్టు చేయకపోవడం అనుమానాలకు తావిస్తుందని తమ ఆవేదనను తెలియజేసినారు ఈ సంఘటన జరిగిన నుండి బండి కుమారస్వామి బాధితులు వందల సంఖ్యలలో ప్రజాసంఘాల నాయకులను పోలీసులను కలిసి తమ ఆవేదనలు చెప్పుకుంటూ కన్నీటి పర్యంతరం అవుతున్నారు కావున బండి కుమారస్వామి మరియు వారి అనుచరులపై చట్టపురమైన చర్యలు తీసుకొని వరంగల్ జిల్లాలో భూ బకాసురుల పని పట్టాలని ప్రజా సంఘాల నాయకులు వరంగల్ సిపి,ని కోరడమైనది బండి కుమారస్వామి భూ బాధితులు అందరిని ఏకం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని తెలియజేయడమైనది.

## ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పర దాడులతో ఉద్రిక్తత

**క్షిపణి దాడులు ఆపకుంటే టెహ్రాన్‌ను ధ్వంసం చేస్తామన్న ఇజ్రాయిల్**

**టెహ్రాన్,జూన్14(జై భీమ్ న్యూస్):**

ఇజ్రాయెల్,ఇరాన్ పరస్పర దాడులతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పెరుగుతోంది. ఇరాన్ క్షిపణి దాడుల క్రమంలో శనివారం ఇజ్రాయెల్ రక్షణ్ మంత్రి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల్ పై క్షిపణి దాడులు ఆపకపోతే టెహ్రాన్ నగరాన్ని మొత్తం కాల్చి బూడిద చేస్తామని హెచ్చరించారు. జూన్ 13న ఇరాన్ అణు , సైనిక స్థావరాలు లక్ష్యంగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ సీనియర్ కమాండర్లు అణుశాస్త్రవేత్తలతో సహా 78 మంది మృతిచెందారు. ప్రతీకారంగా ఇరాన్.. ఇజ్రాయెల్ భూభాగంలో డ్రోన్లు, 150 బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది. జెరూసలేం, టెల్ అవీవ్, రిషాన్ లెజియాన్, రామత్ గాన్ లలో భారీ విధ్వంసం జరిగింది. ముగ్గురు ఇజ్రాయెలీలు చనిపోగా.. డజన్లకొద్ది పౌరులు గాయపడ్డారు. దాడులు, ప్రతీకార దాడులతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను మరింత పెంచేలా కనిపిస్తోంది. ఇరాన్ పై ఇజ్రాయెల్ మరిన్ని దాడులు చేస్తామని హెచ్చరిస్తోంది. మరోవైపు ఇరాన్ క్షిపణి దాడులను అడ్డుకోవడంలో సాయం చేస్తే యూఎస్, యూకే , ఫ్రాన్స్ స్థావరాలు లక్ష్యంగా దాడులు చేస్తామని ఇరాన్ బెదిరించింది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత.. ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరిగితే ప్రాంతీయ సంఘర్షణకు దారి తీసే ప్రమాదం ఉన్నందున ఇజ్రాయెల్ కు యూఎస్ సైనిక మద్దతునుపెంచింది. అమెరికన్ వైమానిక రక్షణ వ్యవస్థలు ఇరానియన్ క్షిపణులను అడ్డుకోవడంలో సాయ పడ్డాయని అమెరికన్ రక్షణ అధికారి చెప్పడం ప్రత్యక్షంగా అమెరికా జోక్యాన్ని ఇరాన్ తప్పుపడుతోంది. క్షిపణి దాడులను అడ్డుకుంటే అమెరికా సైనిక స్థావరాలపైకూడా దాడులు తప్పవని హెచ్చరించింది. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలను తగ్గించాలని పిలుపులు వస్తున్నప్పటికీ రెండు వైపులా వెనక్కి తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. దీంతో రెండు దేశాలు మరింత సైనిక చర్యకు పాల్పడే అవకాశం గంట గంటకూ పెరుగుతోంది.

# లక్కీ నంబరే కొంపముంచిందా?

**రెండుసార్లు టిక్కెట్ క్యాన్సిల్ చేసుకున్న రూపాని**

**అహ్మదాబాద్,జూన్14(జై భీమ్ న్యూస్):**

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో మరణించిన గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాణీ ప్రయాణానికి సంబంధించి మరో విషయం వెలుగులోకి వచ్చింది. లండన్‌లో ఉన్న తన భార్య, కుమార్తెను కలిసేందుకు వెళ్తున్న రూపాణీ.. అంతకుముందు రెండుసార్లు వెళ్లేందుకు సిద్ధమై టికెట్ రద్దు చేసుకున్నట్లు తెలిసింది. చివరకు మూడోసారి బయలుదేరినప్పటికీ గమ్యాన్ని చేరకముందే విమాన ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. అంతేకాదు ఆయన లక్కీ నంబర్‌గా భావించే '1206' సంఖ్య కలిగిన తేదీనే ఆయనకు చివరి ప్రయాణం అయ్యింది. రూపాణీ వ్యక్తిగత వాహనాలన్నీ అదే నంబరుతో ఉన్నట్లు సమాచారం. అయితే ఆ లక్కీ నెంబరే గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ప్రాణం తీసిందనే ఓ చర్చ అయితే ప్రస్తుతం వైరల్ అవుతోంది. విజయ్ రూపానీ లక్కీ నెంబర్ 1206. ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా.. ఈ నెంబరే తన అధికారిక వాహనానికి పెట్టుకున్నారు. అలాగే ఆయన సొంత వాహనాలు.. కారు, స్కూటర్‌లకు సైతం ఇదే నెంబర్ వచ్చేలా ఆయన చూసుకున్నారు. అయితే ఆయన.. తన లండన్ ప్రయాణాన్ని సైతం లక్కీ నెంబర్ వచ్చేలా చూసుకున్నారు. కానీ తాను ఒకటి తలిస్తే దైవం ఒకటి తలిచినట్లుగా.. ఆ రోజు ప్రయాణమే ఆయనకు చివరి ప్రయాణం కావడం గమనార్హం. ఈ లక్కీ నెంబర్ రోజు తన ప్రయాణాన్ని ఆయన వరుసగా రెండు సార్లు టికెట్ బుక్ చేసుకుని మరీ రద్దు చేసుకున్నారు. మాజీ సీఎం విజయ్ రూపానీ కుమార్తె లండన్‌లో ఉన్నత విద్యను అభ్యసిస్తోంది. ఈ నేపథ్యంలో విజయ్ రూపానీ భార్య ఇప్పటికే లండన్‌లో కుమార్తె వద్ద ఉన్నారు. దీంతో కుమార్తె వద్ద కొన్ని రోజులు ఉండి.. తిరుగు ప్రయాణంలో భార్యను తన తీసుకు రావాలని మాజీ సీఎం విజయ్ రూపానీ భావించారు. అందులో భాగంగా తొలుత లండన్ వెళ్లేందుకు మే 19వ తేదీన ఆయన విమాన టికెట్ బుక్ చేసుకున్నారు. ఆ తర్వాత దీనిని రద్దు చేసుకున్నారు. అనంతరం జూన్ 5వ తేదీన లండన్ వెళ్లాలని ఆయన భావించారు. కానీ ఆ టికెట్‌ను సైతం ఆయన రద్దు చేసుకున్నారు. చివరగా తన లక్కీ నెంబర్ కలిసేలా జూన్ 12వ తేదీన ఆయన లండన్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. దీంతో ఎయిర్ ఇండియా విమానంలో 12డీ నెంబర్ సీటును ఆయన ప్రత్యేకంగా బుక్ చేసుకున్నారు. ఆ క్రమంలో ఈ ప్రయాణంలో తన లక్కీ నెంబర్‌గా భావించిన రోజే ఆయన మరణించారు. జూన్ 12వ తేదీ 1.38 గంటలకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం కొన్ని నిమాషాలకే కుప్ప కూలి మంటల్లో దగ్ధమైంది. అందులో రూపానీ కూడా ఉన్నారు.

## కాళేశ్వరం ముందు అంతా కాకమ్మ కబుర్లు

**అంచనాలు పెంచడంపై కమిషన్ నిజాలు రాబట్టాలి**

**మాజీ ఎమ్మెల్సీ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్**

**హైదరాబాద్,జూన్14(జై భీమ్ న్యూస్):**

కాళేశ్వరంపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట విచారణకు ఇటీవల హాజరైన వ్యక్తులు.. క్యాబినెట్ నిర్ణయం మేరకే అంతా జరిగిందని చెప్పారని భాజపా నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. తప్పించుకోవడానికే ఇలా కాకమ్మ కథలు చెప్పారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ బహిరంగ విచారణ వద్దని అనడంలోనే అసలు ఉద్దేశం తెలుస్తోందన్నారు. బండారం బయట పడుతుందని అలా అడిగారని చెప్పారు. అప్పటి సీఎం కేసీఆర్ తప్పులు జరుగుతున్నా సరిచేయలేదని దుయ్యబట్టారు. కాళేశ్వరం బ్యారేజీలు కుంగిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తమ్మిడిహట్టి నుంచి ప్రాజెక్ట్ లొకేషన్‌ను రాజకీయ కారణాలతోనే మార్చారు. అంచనాలు పెంచడంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమాధానాలు రాబట్టాలన్నారు. గత ప్రభుత్వ అవినీతిని బయటపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదు. షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.

## కాలేశ్వరం ఓ పనికిరాని ప్రాజెక్ట్

**దానికోసం డబ్బులు వృథా చేయరాదు**

**అన్నీ తానే అన్న కెసిఆర్ ఇప్పుడు కేబినేట్ అంటున్నారు**

**విమర్శలు గుప్పించిన సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని**

**హన్మకొండ,జూన్14(జై భీమ్ న్యూస్):**

ప్రజాధనాన్ని ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని, దాన్ని పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. కూనంనేని మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరానికి అన్నీ తానే అన్న మాజీ సిఎం కెసిఆర్ ఇప్పుడు సంబంధం లేదంటున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నిర్మించాక ఒక్క ఎకరాకు అదనంగా నీళ్లు ఇవ్వలేదని, ఎల్లంపల్లి ద్వారానే పంటలకు నీళ్లు అందుతున్నాయని తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల సొమ్మును ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దని సూచించారు. కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాళేశ్వరం అంటే కేసీఆర్ అన్నోళ్లు ఇప్పుడు నోరు మూసుకున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో అన్నీ తానే అన్న కేసీఆర్ ఇప్పుడు తనకు సంబంధం లేదని ఎందుకు అంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. మహారాష్ట్ర పర్మిషన్ ఇవ్వలేదని మాజీ మంత్రి హరీష్‌రావు అంటున్నారని చెప్పారు. గతంలో 140మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని తాము డిమాండ్ చేశామని గుర్తుచేశారు. కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. పంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని స్పష్టం చేశారు కూనంనేని సాంబశివరావు. కేంద్రప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల మృతదేహాలను చూసి కూడా కేంద్రం భయపడుతోందని, మృతదేహాన్ని అప్పగించకపోవడం దారుణమని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితఎపిసోడ్ ఇప్పుడు రాజకీయాల్లో ఒక కొత్త చర్చకు దారితీసింది. తాజాగాకూనంనేని సాంబశివరావు షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత ప్రకటనతో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య ఉన్న రహస్య ఒప్పందం బయటపడిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ షర్మిల స్థితిగతులు ఎలా ఉన్నాయో.. తెలంగాణలో కవిత పరిస్థితి కూడా అలాగే ఉందని ఆయన విమర్శించారు. పేదలు లేని దేశంగా ఇండియాని చూపాలని మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. నెలకు రూ.8 వేల ఆదాయం ఉంటే ధనికులు ఎలా అవుతారని ప్రశ్నించారు. పేదలను మోదీ ప్రభుత్వం దగా చేస్తోందని ఫైర్ అయ్యారు. నెలకు రూ. 20వేల ఆదాయం ఉన్నా కూడా పేదవారిగానే పరిగణించాలని కూనంనేని సాంబశివరావు కోరారు.

## విమాన ప్రమాద బాధితులకు 25లక్షల తక్షణ సాయం

**న్యూఢిల్లీ,జూన్14(జై భీమ్ న్యూస్):**

విమాన ప్రమాద బాధితులకు ఎయిర్ ఇండియా సంస్థ తక్షణ ఆర్థిక సాయం ప్రకటించింది. మధ్యంతర సాయం కింద బాధితులకు రూ.25 లక్షలు ఇవ్వనున్నట్టు ప్రకటించింది. బాధితులకు గతంలో టాటా సన్స్ ప్రకటించిన రూ. కోటి ఆర్థిక సాయానికి ఇది అదనమని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఎయిర్ ఇండియా పోస్టు పెట్టింది. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు తాము అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎయిర్ ఇండియా పేర్కొంది. బాధిత కుటుంబాలకు సాయం కోసం క్షేత్రస్థాయిలో తమ బృందాలు కృషి చేస్తున్నాయని తెలిపింది. ఇందులో భాగంగానే మధ్యంతర ఆర్థిక సాయం ప్రకటించినట్టు- వెల్లడించింది.

## హైటెక్స్‌లో సినీ సందడి

**అట్టహాసంగా గద్దర్ అవార్డుల వేడుక**

**తరలివచ్చిన తెలుగు తారా లోకం**

**అల్లు అర్జు, బాలకృష్ణలకు రేవంత్ అవార్డుల అందచేత**

**హైదరాబాద్,జూన్14(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం హైటెక్స్‌లో ఘనంగా మొదలైంది. దాదాపు దశాబ్దం తరవాత మళ్లీ సినిమా పండగ జరగడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. సినీ ప్రముఖులు బాలకృష్ణ, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, నాగ్ అశ్విన్, సుకుమార్, మణితర్నం, సుహాసిని తదితరులు సందడి చేశారు. పలువురు విజేతలకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ హీరో అవార్డును పుష్పకు గాను హీరో అల్లు అర్జున్‌కు సిఎం రేవంత్ రెడ్డి అందించారు. మెమెంటోతో పాటు నగదు పరుస్కారం అందచేశారు. అలాగే బాలకృష్ణకు ఎన్టీఆర్ మెమోరియల్ అవార్డును అందచేశారు. ఈ సదర్భంగా అవార్టును అందించినందుకు అల్లు అర్జున, బాలకృష్ణలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సినీ ,రాజకీయ ప్రముఖులు భారీగా తరలి వచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. నేషనల్ అవార్డ్ విన్నార్ , 2024 పుష్ప 2కి బెస్ట్ యాక్టర్ గద్దర్ అవార్డ్ విన్నర్ అల్లు అర్జున్ కూడా అటెండ్ అయ్యారు. ఫంక్షన్ లోకి వస్తుండగా మీడియాతో అల్లు అర్జున్ పుష్ప స్టైల్ లో తగ్గేదేలే అంటూ సింబాలిక్ గా చూపించాడు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, జయప్రద, సింగర్ సునీత, మంగ్లీ.,దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హాగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. దేశ వ్యాప్తంగా తగ్గేదేలే డైలాగ్ ఎంత ఫేమస్ ప్రత్యేక చెప్పాల్సిన పనిలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన సంగతి తెలిసిందే.. సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ నటీనటులకు అవార్డులు ప్రదానం చేసారు.

## గద్దర్ సినీ అవార్డుల వేడుకలో ఆసక్తికర ఘటన

**సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్న అల్లు అర్జున్**

**తగ్గేదేలే అంటూ పుష్ప డైలాగ్..**

**హైదరాబాద్,జూన్14(జై భీమ్ న్యూస్):**

గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్స వేడుకలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. ఈ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, స్టార్ హీరో అల్లు అర్జున్ ఒకరినొకరు హగ్ చేసుకున్నారు. ఈ సీన్ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తరవాత బాలకృష్ణ కూడా అవార్డును అందుకున్నారు. ఇద్దరూ సిఎం రేవంత్‌ను ఆలింగనం చేసుకున్నారు. కాగా, హైదరాబాద్‌లోని హైటె-క్స్ వేదికగా జరుగుతోన్న గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజ్, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు భారీగా తరలివచ్చారు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, హేమా మాలిని, సింగర్ సునీత, దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్, ఎస్‌జే సూర్య తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కాసేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం అందరికి కరచాలనం చేసుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగానే హీరో బాలకృష్ణ, అల్లు అర్జున్ సీఎం రేవంత్ రెడ్డిని ఆలింగనం చేసుకున్నారు. హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అల్లు అర్జున్ పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేయగా.. బన్నీ జైలుకు కూడా వెళ్లారు. దీంతో అల్లు అర్జున్‌ను సీఎం రేవంత్ రెడ్డి కావాలనే టార్గెట్ చేశారని ఆరోపణలు వినిపించాయి. కానీ, ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో పుష్ప సినిమాకు గానూ అల్లు అర్జున్ బెస్ట్ యాక్టర్ అవార్డుకు ఎంపికయ్యాడు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి బన్నీని టార్గెట్ చేయలేదని.. తొక్కిసలాట ఘటనలో చట్టం తన పని తాను చేసుకోపోయిందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ సీఎం రేవంత్ రెడ్డి అల్లు అర్జున్‌ని టార్గెట్ చేసి ఉంటే గద్దర్ అవార్డుకు ఎలా ఎంపిక చేస్తారు..? ఎందుకు అల్లు అర్జున్‌తో ఇంత అప్యాయంగా ఉంటారు..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గద్దర్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి, అల్లు అర్జున్ అప్యాయంగా హగ్ చేసుకోవడంతో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయన్న పుకార్లకు తెరపడింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2014 నుంచి 2024 వరకు మొత్తం 30 సినిమాలకు ప్రభుత్వం గద్దర్ అవార్డులు ప్రకటించింది. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ పక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటు-లు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేసింది.

## నూనె శ్రీధర్ కేసులో కూపీ లాగుతున్న ఎసిబి

**ఉన్నతాధికారి ఆదేశాలను బేఖాతర్ చేసినట్లు గుర్తింపు**

**హైదరాబాద్,జూన్14(జై భీమ్ న్యూస్):**

అక్రమాస్తుల కేసులో అరెస్ట్ అయిన కాళేశ్వరం ఎస్ఈసీ నూనె శ్రీధర్ వ్యవహారంలో సంచలన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. నూనె శ్రీధర్ వ్యవహారంలో మరి కొంతమంది ఇరిగేషన్ అధికారుల పాత్ర ఉన్నట్టుగా ఏసీబీ దర్యాప్తులో బయటపడింది. 2024 జూన్ 27న నూనె శ్రీధర్‌ను ఇరిగేషన్ చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ఆదేశించారు. అయితే ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆదేశాలను కూడా నూనె శ్రీధర్ పక్కకు పెట్టినట్లు తెలుస్తోంది. ట్రాన్స్‌ఫర్ అయినప్పటికీ కూడా ఏడాది పాటు చొప్పదండిలోనే ఈఈగా శ్రీధర్ పని చేస్తున్నట్లు ఏసీబీ గుర్తించింది. ఈఎన్‌సీ అనిల్ ఆదేశాల మేరకే శ్రీధర్ అక్కడే పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నూనె శ్రీధర్‌కు ఈఎన్‌సీ అనిల్‌కు ఉన్న సంబంధాలపై ఏసీబీ ఆరా తీస్తోంది. ఇరిగేషన్ చీఫ్‌గా ఉండి ప్రిన్సిపాల్ సెక్రటరీ చేసిన ట్రాన్స్‌ఫర్‌ను కూడా ఆపినట్టు- అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో నూనె శ్రీధర్‌ను కస్టడీకి తీసుకుని విచారించాలని ఏసీబీ నిర్ణయించింది. అలాగే ఈఎన్‌సీ అనిల్ పాత్రపైనా ఏసీబీ విచారణ జరిపే అవకాశం ఉంది. అక్రమాస్తుల కేసులో నూనె శ్రీధర్‌ను ఏసీబీ అరెస్ట్ చేయగా.. ఆయన చంచల్ గూడ జైలులో ఉన్నారు. శ్రీధర్‌కు సంబంధించిన అంశాలపై ఏసీబీ అధికారులు చాలా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఎవరెవరితో సత్సంబంధాలు ఉన్నాయి, ఇరిగేషన్ శాఖ అధికారులతో నూనె శ్రీధర్‌కు ఉన్న సంబంధాలు ఏంటి.. ఇతనికి ఎవరైనా సహకారం అందించారా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఈ సమయంలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇటీవల శ్రీధర్‌కు సంబంధించి సుమారు 20 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సమయంలో కీలకమైన పత్రాలు, ఆస్తుల చిట్టాను స్వాధీనం చేసుకున్నారు. కొన్ని రోజుల క్రితం ఎంతో గ్రాండ్‌గా శ్రీధర్ తన కుమారుడి వివాహం జరిపించారు. హైదరాబాద్‌లో హల్దీ, సంగీత్ ఫంక్షన్లు నిర్వహించగా.. థాయిలాండ్‌లో వివాహం జరిపించారు. ఇందుకోసం శ్రీధర్ కోట్లు కుమ్మరించినట్లు తెలుస్తోంది. అయితే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న శ్రీధర్‌కు ఇంత భారీ మొత్తంలో ఆస్తులు, ఆదాయం ఎలా సమకూరింది అనే అంశాలపై ఏసీబీ దృష్టి సారించింది.

## వరుసగా రెండోరోజూ ఎఐజి ఆస్పత్రికి కెసిఆర్

**జలుబు తదితర కారణాలతో వైద్య పరీక్షలు**

**హైదరాబాద్,జూన్14(జై భీమ్ న్యూస్):**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం వెళ్లారు. గత కొంత కాలంగా జలుబుతో బాధపడుతున్న కెసిఆర్ ఆరోగ్య పరీక్షల కోసం శనివారం ఉదయం ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. ఆయన వెంట కుటుంబసభ్యులు, మాజీ మంత్రి హరీష్ రావు, తదితరులు ఉన్నారు. శుక్రవారం కూడా ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్న కెసిఆర్ మరోసారి ఆస్పత్రికి వెళ్లారు. వైద్య పరీక్షలు పూర్తి అయిన తర్వాత నందీనగర్‌లోని నివాసానికి వెళ్లనున్నారు. ఐదు రోజుల పాటు- నందీనగర్ నివాసంలో కేసీఆర్ ఉండనున్నారు. ప్రతీ రెండు నెలలకు ఒకసారి కేసీఆర్ ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుంటారు. గతంలో యశోదా ఆస్పత్రికి కేసీఆర్ తరచుగా వెళ్తుండేవారు. అయితే ఈసారి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. నిన్న సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసం నుంచి హైదరాబాద్ వచ్చిన కేసీఆర్.. ఏఐజీ ఆస్పత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించారు. మళ్లీ ఈరోజు కూడా రావాల్సిందిగా వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు నేడు ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. గడిచిన ఏడాదిన్నర కాలంగా కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసంలోనే ఉంటు-న్నారు. అందుబాటు-లో ఉండాలని వైద్యులు చెప్పిన నేపథ్యంలో బంజారాహిల్స్‌లోని నందినగర్‌లోనే ఉండనున్నారు. ఇక కాళేశ్వరం కమిషన్ విచారణకు ఈనెల 11న మాజీ సీఎం హాజరైన విషయం తెలిసిందే. ఆ సమయంలో కూడా తనకు జలుబు ఉందని కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్‌కు చెప్పారు. ఓపెన్ కోర్టులో విచారణ వద్దని కేసీఆర్ కోరగా.. ఆయన వినతిని పరిగణలోకి తీసుకున్న కమిషన్ ఛైర్మన్ బహిరంగ విచారణను రద్దు చేశారు. ఇండోర్‌లోనే కేసీఆర్‌ను కమిషన్ ముఖాముఖిగా విచారించింది. ఇక అప్పటి నుంచి కూడా అనారోగ్యంతో కేసీఆర్ బాధపడు తున్నారు. ఈ క్రమంలో వైద్యపరీక్షల నిమిత్తం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి మాజీ సీఎం కేసీఆర్ వెళ్లారు.

## బనకచర్ల దోపిడీని అడ్డుకోవడంలో విఫలం

**ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రుల నిర్లక్ష్యం**

**కేంద్రం చేయూతనిస్తుంటే ఎంపిలు ఏం చేస్తున్నారు**

**నిలదీసిన మాజీమంత్రి హరీష్ రావు**

**హైదరాబాద్,జూన్14(జై భీమ్ న్యూస్):**

గోదావరి జలదోపిడీ జరుగుతుంటే ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. దీనిని తక్షణమే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాలను అక్రమంగా తరలించడానికి పోతిరెడ్డిపాడు ఎలా మారిందో.. గోదావరి జలాలను తరలించుకుపోవడానికి బనకచర్ల అలా ఉపయోగపడుతుందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తుంటే తెలంగాణ సీఎం, నీటిపారుదలశాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు ఏపీ ప్రభుత్వం నిర్మిస్తుంటే.. మన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి-బనకచర్లను అడ్డుకోండి. కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా మేం మద్దతిస్తాం. మీరు ముందుకు రాకపోతే భారాస పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హరీశ్‌రావు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఈ నెలాఖరుకు టెండర్లు పిలిచేందుకు సన్నద్ధమవుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిద్రపోతోంది. ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తుత్తి మాటలు మాట్లాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం పెట్టడానికి రావట్లేదు. కేటీఆర్, ప్రతిపక్ష నేతలపై ఎలా కేసులు పెట్టాలనే దానిపైనే ప్రభుత్వానికి ధ్యాస తప్ప మరోటి లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. గత రెండు కేంద్ర బడ్జెట్లు చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద.. తెలంగాణకు గుండు సున్నా. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే.. తెలంగాణకు సున్నా.. ఇదీ దిల్లీ పాలకుల వైఖరి అని విమర్శలు చేశారు. నిధుల్లో, నదుల్లో తెలంగాణకు అన్యాయం జరిగినా ఈ రాష్ట్రంలో ఉన్న 8మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది భాజపా ఎంపీలు నోరు విప్పడం లేదు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రుల నుంచి ఎలాంటి స్పందన లేదు. గోదావరి-బనకచర్లకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం నిధులు ఇచ్చి సహకరిస్తోంది. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు. 2 టీ-ఎంసీల బాబ్లీ నీటి కోసం చంద్రబాబు 2008లో పెద్ద పోరాటం చేశారు. 200 టీఎంసీలతో అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలి. రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే భారాసకు ముఖ్యం అన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE



# సిఎంతో సినీ పెద్దలతో భేటీ నేడే

**22వ తేదీకి బదులు ఆదివారానికి మార్పు**

**నేటి సాయంత్రంచంద్రబాబుతో ప్రముఖులు సమావేశం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో సినీ ఇండస్ట్రీ పెద్దల సమావేశం తేదీల్లో మార్పులు చేశారు. ఈ నెల 22వ తేదీకి బదులు ఆదివారం సీఎంతో భేటీ కావాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు సాయంత్రం 4గంటలకి అమరావతిలో సీఎం చంద్రబాబుతో తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు భేటీ కానున్నారు. కాగా, ఈ సమావేశానికి పవన్ కళ్యాణ్ నేతృత్వం వహించబోతున్నారు. పవన్ కళ్యాణ్ సినిమా షూటింగ్ కోసం విదేశాలకు వెళ్లనున్నారు.. ఈ నేపథ్యంలో ఆదివారమే సినీ పెద్దల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ భేటీలో సినిమాల్లో తమకు ఎదురవుతున్న సమస్యలు, ఏపీలో షూటింగ్లకు పర్మిషన్, లొకేషన్ సమస్యలు, పన్నుల విధానం, సినీ పరిశ్రమ అభివృద్ధి తదితర అంశాలపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం చంద్రబాబుతో సినీ పెద్దలు సమావేశం కావడం ఇదే మొదటిసారి. ఇప్పటి వరకు సినిమావాళ్లు సీఎంను కలవకపోవడంతో ఇటీవల పవన్ కళ్యాణ్ తీవ్రంగా మండిపడిన విషయం తెలిసిందే. అలాగే, ఏపీలో థియేటర్ల పరిస్థితి.. సదుపాయాలకు సంబంధించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇటీవల సినిమాటోగ్రఫీ శాఖ ఆదేశాలు జారీ చేసింది. రంగంలోకి దిగిన అధికారులు.. థియేటర్లలో తనిఖీలు చేపట్టారు. మరోవైపు, రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్ళు అయినా పూర్తిగా సినీ ఇండస్ట్రీ రాలేదు.. కనీసం సింగిల్ షెడ్యూల్ సినిమా కూడా ఏపీలో తీయలేని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామాలతో ఈ సమావేశానికి మరింత ప్రాధాన్యత చోటు చేసుకుంది. కేవలం సినిమా టిక్కెటల్ ధరలు పెంచుకునే క్రమంలో మాత్రమే కలుస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ప్రభుత్వం ఏం చెబుతుంది, సినీ ప్రముఖులు ఏం కోరతారనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతుంది.

# దర్శకుడిగా మారుతున్న కమెడియన్ రామకృష్ణ


టాలీవుడ్ కమెడియన్ రాహుల్ రామకృష్ణ దర్శకుడిగా మారనున్నారు. నటులు చాలామంది హీరోలుగా లేదా దర్శకులుగా మారుతున్నారు. ఇప్పటికే వేణు బలగం సినిమాతో దర్శకుడుగా మంచి పేరు సంపాదించారు. ఈ క్రమంలో రామకృష్ణ కూడా త్వరలోనే మెగాఫోన్ పట్టి ఒక చిత్రాన్ని తెరకెక్కించ నున్నారు. ఈ మేరకు ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టారు. తాను దర్శకత్వం వహించనున్న తొలి ప్రాజెక్ట్కు సంబంధించి నటీమణుల ఎంపిక ప్రారంభించారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా శనివారం ఉదయం ఆయన పోస్ట్ పెట్టారు. దర్శకుడిగా నా తొలి ప్రాజెక్ట్.. మీలో ఎవరికైనా ఆసక్తి ఉంటే దయచేసి మీ షోరీల్స్, ఫొటోలను నా మెయిల్కు పంపించగలరని పేర్కొన్నారు. ఈ చిత్రానికి ఆయనే నిర్మాతగానూ వ్యవహరించనున్నట్లు– తెలుస్తోంది. షార్ట్ ఫిల్మ్లతో నటుడిగా మారిన రాహుల్ రామకృష్ణ..'జయమ్ము నిశ్చయమ్మురా'తో పరిశ్రమకి ఎంట్రీ ఇచ్చారు. ఈ చిత్రానికి డైలాగ్ రైటర్గానూ వర్క్ చేశారు. 2017లో విడుదలైన 'అర్జున్ రెడ్డి' ఆయనకు గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ సినిమా తర్వాత ఆయన తెలుగులో 'భరత్ అనే నేను', 'చి.ల.సౌ.', 'గీత గోవిందం', 'కల్కి', 'బ్రోచేవారెవరురా', 'అల.. వైకుంఠపురములో..', 'జాతిరత్నాలు', 'ఓం భీమ్ బుష్' వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు.



# పాక్లో దంగల్ను అందుకే విడుదల చేయలేదు

**ఆనాటి వివరాలు వెల్లడించిన అమీర్ ఖాన్**

బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులని ఎంతగా అలరిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అమీర్ఖాన్ దర్శకత్వం వహించడంతో పాటు– ప్రధాన పాత్రలో రూపొందిన తారే జమీన్ పర్ 2007లో విడుదలై సంచలన విజయం సాధించింది.. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్గా రూపొందించిన సినిమా సితారే జమీన్ పర్ . 2018లో స్పానిష్ ఛాంపియన్స్ మూవీ ఆధారంగా హిందీలో రూపొందించిన ఈ సినిమాకు దివ్య నిధి శర్మ కథ అందించగా . ఆ.ఎస్. ప్రసన్న దర్శకత్వం వహించాడు. ఈ మూవీని అమీర్ ఖాన్ స్వయంగా నిర్మించాడు. జెనీలియా దేశ్ముఖ్ కీలక పాత్ర పోషించింది. జూన్ 20న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. గత కొద్ది రోజులుగా మూవీ ప్రమోషన్స్ తో బిజీగా ఉన్న అమీర్ ఖాన్ ఆసక్తికర విషయాలు పంచుకుంటు–న్నారు. ఆయన నటించిన బ్లాక్బస్టర్ మూవీ 'దంగల్' పాకిస్తాన్లో ఎందుకు విడుదల కాలేదన్న అంశంపై తాజాగా వివరణ ఇచ్చారు. పాక్ లో దంగల్ సినిమా విడుదల కావాలంటే వారు రెండు షరతులు పెట్టారు. మన జాతీయ గీతం, జాతీయ జెండాను మూవీ నుంచి తొలగించాలని అక్కడి సెన్సార్ బోర్డు చెప్పడంతో నేను దానికి ఏ మాత్రం అంగీకరించలేదు. గీతా ఫోగట్ మ్యాచ్ గెలిచిన సన్నివేశంలో భారత జెండాతో పాటు జాతీయ గీతం ఉంటుంది. ఆ రెండింటిని తొలగిస్తినే ఈ చిత్రానికి అనుమతి ఉంటుందని పాక్ సెన్సార్ చెప్పింది. దీంతో వెంటనే నేను మా సినిమా పాకిస్తాన్ లో విడుదల కాదని చెప్పాను. పాకిస్తాన్ విడుదలను రద్దు చేయడం వల్ల కలెక్షన్స్ విషయంలో కాస్త ప్రతికూల ప్రభావం పడుతుందని నిర్మాతలు నాతో చెప్పారు. అయినప్పటికీ, భారతదేశానికి వ్యతిరేకంగా ఉన్న దేనికీ మద్దతు ఇవ్వకూడదని స్పష్టంగా ఆరోజే చెప్పాను అని అమీర్ ఖాన్ అన్నారు. సినిమా విడుదల వల్ల డబ్బు వస్తుంది, కానీ దేశ ప్రయోజనాల విషయంలో మేము రాజీ పడం. దేశానికి వ్యతిరేకంగా ఏ నిర్ణయానికీ మేము ఒప్పుకోము. ఇది నా ఒక్క నిర్ణయమే కాదు, అందరం కూడా అదే అభిప్రాయంతో ఉన్నామని అమీర్ స్పష్టం చేశారు. 2016లో విడుదలైన 'దంగల్' చిత్రం భారత రెజ్లింగ్ చాంపియన్స్ అయిన ఫోగాట్ సిస్టర్స్ జీవితం ఆధారంగా రూపొందింది. ప్రపంచవ్యాప్తంగా ...2,000 కోట్లకు పైగా వసూలు చేసిన ఈ చిత్రం చైనాలో కూడా ఘన విజయం సాధించింది. కానీ పాకిస్తాన్లో మాత్రం రాజకీయ కారణాల వలన విడుదల కాలేదు.






# క్రేజీ హీరోయిన్ శ్రీలీల బర్త్డే

**రెండు సినిమాలకు సంబంధించి పోస్టర్ల విడుదల**

ప్రస్తుతం సౌత్ లో క్రేజీ హీరోయిన్గా దూసుకుపోతోంది శ్రీలీల. అనతి కాలంలోనే తన అందం, అభినయం, ఎనర్జీతో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ జూన్ 14 తన పుట్టినరోజును జరుపుకుంది. ఈ సందర్భంగా శ్రీలీలకు పలువురు విషెస్ చెప్పారు. ఆమె నటిస్తున్న రెండు భారీ ప్రాజెక్టుల నుంచి బ్యాక్ టూ బ్యాక్ స్పెషల్ పోస్టర్స్ను విడుదల చేశారు నిర్మాతలు. ఇందులో 'ఉస్తాద్ భగత్ సింగ్' ఒకటి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్లో ఆమె గ్లామర్తో పాటు డ్రస్సింగ్ ÷–టసైల్ కూడా ఫ్యాన్స్ను ఆకట్టుకుంది. ఇక అలాగే.. మరోవైపు మాస్ రాజా రవితేజ 'మాస్ జాతార' మూవీ నుంచి కూడా బర్త్డే స్పెషల్ పోస్టర్ విడుదలైంది. ఇందులో శ్రీలీల మరోసారి ట్రెడిషనల్ లుక్లో కనిపించి ఫ్యాన్స్ను ఫిదా చేసింది. ఈ సినిమాలో ఆమె పాత్ర కు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు బయటకు రాలేనప్పటికీ, పోస్టర్ చూస్తేనే ఆమె పాత్ర పట్ల ఆసక్తి పెరిగింది. ఇక ఈ రెండు పోస్టర్లు బర్త్డే సందర్భంగా విడుదల కావడంతో శ్రీ లీల అభిమానులు సోషల్ మీడియాలో భారీగా పోస్టులు షేర్ చేస్తున్నారు. కాగా శ్రీలీల కెరీర్లో చిత్రాలు మరో మైలురాయిగా నిలవనున్నాయి.

# లిప్లాక్లకు తాను దూరం

**ఓ సినిమాలో అలా నటించినా..ఎడిటింగ్లో కట్**

**అలనాటి హీరోయిన్ మధుబాల అంతరంగం**

'రోజా' మూవీతో సినీ ప్రియుల హృదయాలు గెలుచుకున్న నటి మధుబాల. ఆ తరవాత జెంటిల్మెన్, అల్లరి ప్రియుడు వంటి సూపర్ చిత్రాల్లో మధుబాల పేరు సంపాదించుకుంది. మధుబాల ప్రస్తుతం 'కన్నప్ప' కోసం వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం సహాయ నటి పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోన్న ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న పలు ఇబ్బందుల గురించి మాట్లాడారు. ముఖ్యంగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పుడు నటిగా తాను కొన్ని షరతులు పెట్టుకున్నానని తెలిపారు. ఒక సినిమా కోసం తాను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చిందన్నారు. తీరా చూస్తే ఆ సన్నివేశాన్ని తొలగించారని వెల్లడించారు. స్కిన్ షో లేదా ముద్దు సన్నివేశాల్లో నటించడం నాకు నచ్చేది కాదు. అందుకే కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన సమయంలోనే ఆయా సన్నివేశాల్లో నటించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆ కారణంతోనే చాలా సినిమాలు వదులుకున్నా. అయితే, ఓ సినిమా కోసం నేను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చింది. సెట్లోకి అడుగుపెట్టిన తర్వాత కిస్ సీన్ చేయాలని టీమ్ చెప్పింది. నేను అందుకు అంగీకరించలేదు. కాకపోతే, ఆ సీన్ ముఖ్యమని టీమ్ చెప్పడంతో చేసేది లేకపోయింది. దాంతో లిప్ కిస్ సీన్లో యాక్ట్ చేశా. అది నన్నెంతో ఇబ్బంది పెట్టింది. తీరా చూస్తే ఎడిటింగ్ సమయంలో ఆ సన్నివేశం అవసరం లేదని టీమ్ భావించింది. దాంతో సీన్ను తొలగించేశారు. ఆ విషయంలో దర్శకుడితో నేను ఏమీ గొడవ పడలేదు. సినిమా కోసం ఎలాంటి సన్నివేశాల్లోనైనా యాక్ట్ చేయాల్సి ఉంటుందని కొంతమంది సీనియర్ నటీమణులను చూశాక నాకు అర్థమైందని మధుబాల చెప్పారు. సల్మాన్ ఖాన్, షారుక్ ఖాన్ చిత్రాల్లో నటించే అవకాశం తనకు వచ్చిందని.. ఆడిషన్స్లోనూ తాను పాల్గొన్నానని ఆమె తెలిపారు. అయితే, ఆయా సినిమాలు చివరకు వేరే వాళ్లను వరించాయన్నారు. 'బాజీగర్'లో నటించే అవకాశం మొదట తనకే వచ్చిందని మధు చెప్పారు. పాత్రకు సరైన ప్రాధాన్యం లేదనే ఉద్దేశంతో తాను ఆ ఆఫర్ వదులుకున్నానన్నారు. అదే రోల్లో శిల్పాశెట్టి యాక్ట్ చేశారని వివరించారు.

